ఈనాడు కర్నూలు

శుక్రవారం 11 ఆగస్టు 2017 | 16 పేజీలు

తుంగాతీరం.. భక్తజన సంద్రం





విశేష అలంకరణలో ప్రహ్లాదరాయల ఉత్సవమూర్తి

రాఘవేంద్రస్వామి మహారథోత్సవంలో పాల్గొన్న అశేష భక్తజనంతో కిక్కిరిసిన మంత్రాలయం పుర వీధులు

3



కాల్వలో నీరు రాకున్నా.. కార్లలో జోరుగా షికారు

జిల్లాలో సాగునీటి కాల్వల్లో నీరు పారడం లేదు.. కానీ అద్దె వాహనాల పేరుతో అధికారులు నిధులను మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేస్తున్నారు. సాగునీటి ప్రాజెక్టులు, కాల్వల ద్వారా ఇప్పటివరకు నీరు విడుదల చేయకపోయినా ఇంజినీర్లు కార్లలో జోరుగా 'షికార్లు' చేస్తున్నారు.

అద్దె వాహనాల పేరుతో నిధులు కొంత దుబారా మరి కొంత దుర్వినియోగమవుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జలవనరులశాఖలో అద్దె వాహనాల వ్యయం తడిసి మోపెడవుతోంది. వీటికోసం ప్రభుత్వం జిల్లాలో ఏడాదికి రు. 2 కోట్ల వరకు విడుదల చేస్తోంది. వీటిలో 25 శాతానికి పైగా దుర్వినియోగమవుతున్నాయి. కొందరు అధికారులు వాహనాలను అద్దెకు తీసుకోకుండానే నెలకు రూ. 25 వేల వరకు బిల్లులు డ్రా చేసుకుంటున్నారు. నిఘా ఉంచాల్సిన ఉన్నతాధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం వల్ల ఈ అక్రమాలు చాప కింద నీరులా సాగిపోతున్నాయి.

- జలవనరుల శాఖలో అద్దె వాహనాల పరుగు.!!
- భారీగా నిధులు దుబారా.. దుర్వినియోగం..
- జిల్లాలో ఏటా రు.2 కోట్లు చెల్లింపు

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే: జిల్లాలో ఈఏడాది (2017-18)లో 66 అద్దె వాహనాలు వినియోగించుకునేందుకు ప్రభుత్వం ఇటీవలే (జీఓ నెం. 428) ఉత్తర్వులు జారీ చేసింది. జలవనరులశాఖ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఇంజినీర్లకు నీటి విడుదల, క్షేత్రస్థాయి పర్యటన, తనిఖీలు, కాల్వల పరిశీలనకు వాహనాలు అవసరమని కర్నూలు సీఈ ప్రభుత్వానికి లేఖ రాశారు. దీంతో కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ 2017 మార్చి నుంచి వచ్చే ఏడాది మార్చి నెలాఖరు వరకు 66 వాహనాలు వినియోగించుకునేందుకు అనుమతి ఇస్తూ.. ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతి విభాగంలో డీఈఈ, ఈఈ, ఎస్ఈలకు వాహన సదుపాయం కల్పించారు. ప్రభుత్వ వాహనాలు లేకపోవడం వల్ల అద్దెకు తీసుకుని వినియోగించుకోవాలని ప్రభుత్వం సూచించింది. ప్రభుత్వం అనుమతి ఇచ్చిన 66 వాహనాలకు నెలకు రూ. 16.50 లక్షలు.. ఏడాదికి రూ. 2 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంటుంది.

జిల్లాలో 4 సర్కిళ్లు..

జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల కింద 6.80 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వాల్సి ఉంది. గతేడాది 3.50 లక్షల ఎకరాలకు మించి నీరు ఇవ్వలేదు. రైతులకు సాగునీరు అందినా అందకపోయినా వాహనాల పేరుతో నిధుల దుబారా అడ్డూఅదుపు లేకుండా సాగుతోంది.

జిల్లాలో జలవనరుల శాఖ పరిధిలో 4 సర్కిళ్లు.. 20 డివిజన్ కార్యాలయాలున్నాయి. ఒక్కో సర్కిల్‌లో ఒక ఎస్ఈతోపాటు .. ఒక డివిజన్‌లో ఒక ఈఈ, నలుగురు డీఈఈలు, 16 మంది ఏఈఈలు ఉంటారు.

వీరితోపాటు నాణ్యతా విభాగానికి (క్వాలిటీ కంట్రోల్) 4 డివిజన్లు ఉన్నాయి.

ఒక్కో డివిజన్‌లో ఒక ఈఈ, నలుగురు డీఈఈలు, ఏఈఈ ఉంటారు. ఏఈఈలకు (మిగతా 2లో)

సూచిక..



జగన్ వ్యాఖ్యలకు నిరసనగా నంద్యాల పట్టణంలో గురువారం నిర్వహించిన ధర్నాలో మాట్లాడుతున్న పర్యటక మంత్రి అఖిల ప్రియ, చిత్రంలో తెదేపా నాయకులు

11

గుర్తులు వచ్చేశాయి

నంద్యాల, నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికల్లో పోటీలో ఉన్న 15 మంది అభ్యర్థులకు ఎన్నికల సంఘం గుర్తులు కేటాయించింది. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు వారి అధికారిక గుర్తులు ఇవ్వగా, స్వతంత్రులకు ఇతర గుర్తులు కేటాయించారు. కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం అబ్దుల్ ఖాదర్‌కు హస్తం, తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి సైకిల్, వైకాపా అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డికి సీలింగ్ ఫ్యాన్ గుర్తులు కేటాయించారు. బీసీ యునైటెడ్ ఫ్రంట్ అభ్యర్థి అబ్దుల్ సత్తార్‌కు టీవీ, రాయలసీమ పరిరక్షణ సమితి అభ్యర్థి భవనాశి పుల్లయ్యకు గ్యాస్ సిలిండర్, సమాజ్‌వాది పార్టీ అభ్యర్థి కె.రాఘవేంద్రకు కెమెరా, నవరత్నం పార్టీ అభ్యర్థి రామసుబ్రహ్మణ్యంకు ప్రెషర్ కుక్కర్, రాజ్యాధికార పార్టీ అభ్యర్థి వల్లిగట్ల రెడ్డప్పకు కప్పు సాసర్, అన్నా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా కిషన్‌కు ట్రాక్టర్, స్వతంత్ర అభ్యర్థుల్లో ఎన్ఎల్ కాంతారెడ్డికి డిష్ యాంటీనా, పి.గురువయ్యకు ఎయిర్ కండిషనర్, బి.నరసింహులు మాదిగకు పాదరక్షలు, బాలసుబ్బయ్యకు (మిగతా 2లో)

ఎడతెగని ఈ-'పంచాయితీ'

- గ్రామీణులకు సేవలు మృగ్యం
- రూ.లక్షల విలువైన కంప్యూటర్లు వృథా
- వేధిస్తున్న సిబ్బంది కొరత

గ్రామీణ ప్రజలకు సాంకేతిక సేవలను మరింత చేరువ చేసే ఉద్దేశంతో ఈ-పంచాయతీల అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఒక్కో పంచాయతీకి పెద్దఎత్తున నిధులు వెచ్చించి విలువైన పరికరాలు అందించింది. మొదట్లో ఈ సేవలు బాగానే అందాయి. ఆపరేటర్లను తొలగించడం.. సిబ్బంది లేమితో నీలినీడలు కమ్ముకున్నాయి. విశాలమైన భవనంలో దీనిని అమలుచేయాల్సి ఉండగా అధికారులు ఇష్టానుసారంగా ఎంపిక చేసి మమ అనిపించేశారు. ఒకే గదిలో విధులు నిర్వహించలేక.. సాంకేతిక సేవలు అందించలేక కార్యదర్శులు పరికరాలను అటకెక్కించేశారు.


న్యూస్‌టుడే-హాలహర్వి

జిల్లాలో 40 లక్షలకు పైగా జనాభా నివసిస్తున్నారు. మొత్తం 889 పంచాయతీలు ఉన్నాయి. ఇందులో (మిగతా 2లో)



ఇది.. హాలహర్వి మండలంలోని గూళ్యం పంచాయతీ కార్యాలయం. దీనిని ఈ-పంచాయతీగా అధికారులు ఎంపిక చేశారు. వీరు ఎంపిక చేసే సమయంలో ఇక్కడ పంచాయతీ కార్యాలయం ఉండేది కాదు. గతేడాది పంచాయతీ కార్యాలయాన్ని నిర్మించి ఏపీజీ బ్యాంకు నిర్వహణకు అద్దెకు ఇచ్చారు. ఇందులో ఒక చిన్న గదిలో పంచాయతీ కార్యకలాపాలు నిర్వహించేందుకు వినియోగించుకుంటున్నారు. ఇక్కడ ఎలాంటి కంప్యూటర్ కానీ.. సిబ్బంది కానీ లేరు. అసలు ఇక్కడ ఈ-పంచాయతీ అంటే ఏమిటో తెలియనివారు ఉన్నారు.

ఆర్టీసీ బస్సులకు.. పోలీసుల నిబంధనలు



పల్లె వెలుగు బస్సుల్లో ఏర్పాటు చేసిన తాఖీదు

నందికొట్కూరు, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం కర్నూలుకు వచ్చే బస్సులకు పోలీసులు నిబంధనలు విధించారు. నందికొట్కూరు, ఆత్మకూరు, ఎమ్మిగనూరు, డోన్, ఆదోని, ఆళ్లగడ్డ, పత్తికొండ, నంద్యాల డిపోలకు చెందిన బస్సులు ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేస్తుంటాయి. నష్టాల్లో ఉన్న ఆర్టీసీకి ఆదాయం చేకూర్చే దిశలో ప్రయాణికుడు చెయ్యి ఎత్తి ఎక్కడ బస్సు ఆపితే అక్కడ ఆపి ఎక్కించుకోవాలన్న పద్ధతిన బస్సులను నడుపుతున్నారు. పోలీసుల నిబంధన ఆర్టీసీ యాజమాన్యం, ప్రయాణికులకు మింగుడు పడటం లేదు. నందికొట్కూరు, ఆళ్లగడ్డ, నంద్యాల డిపోల నుంచి వచ్చే బస్సులు చెక్‌పోస్టు, సీక్యాంపు, సర్వజన ఆసుపత్రి, రాజ్‌విహార్, బస్టాండు తప్ప ఎక్కడా ఆపరాదన్న నిబంధన విధించారు. బస్సులను ఎక్కడ పడితే అక్కడ నిలపడంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఇకనుంచి పోలీసుల నిబంధనలకు విరుద్ధంగా బస్సు నిలిపితే చర్యలు తీసుకొంటామని జిల్లా పోలీస్ అధికారి సంబంధిత డిపోలకు లేఖలు పంపారు. వీటన్నింటినీ బస్సుల్లో, డిపోలో అతికించి డ్రైవర్లకు, కండక్టర్లకు తెలియజేయాలని సూచించారు. ఈ నిబంధనలు ఈ నెల 5వ తేదీ నుంచి అమల్లోకి వచ్చాయి. మూడురోజులు గడువు ఇవ్వడంతో 8వ తేదీ నుంచి పక్కాగా అమల్లోకి వచ్చినట్లు బస్సుల చోదకులు తెలిపారు. ఈ విధంగా బస్సులు నడపటం వల్ల ఆర్టీసీ ఆదాయం కోల్పోతుందన్నారు. ప్రైవేటు వాహనాల జోరు వల్ల తమకు కేటాయించిన స్థలాల్లో అవి ఆపడంతో తాము రోడ్డుపై ఆపి ప్రయాణికులను గమ్యస్థానంలో దించుతున్నట్లు తెలిపారు. ప్రైవేటు వాహనాలను నియంత్రించడం వల్ల ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం ఉండదని వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ బనుగడకు సహకరించాల్సిన పోలీసులు పట్టణంలో వాహనాలు ఆపే విషయంలో నిబంధనలు జారీ చేయడంపై విమర్శలు ఉన్నాయి. ఈ విషయమై జిల్లా పోలీస్ అధికారి స్పందించి ప్రైవేటు వాహనాలకు కళ్లెం వేసి, ఆర్టీసీ యాజమాన్యానికి సహకరించాలని కార్మికులు కోరుతున్నారు.




అటవీశాఖ అధికారులతో సమావేశమైన ప్రొఫెసర్ మధువర్మ

నల్లమల అడవిపై అధ్యయనం

సున్నిపెంట సర్కిల్/ శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: నల్లమల అడవిపై అధ్యయనానికి ప్రొఫెసర్ మధువర్మ వచ్చినట్లు ఇక్కడి అటవీశాఖ అధికారులు తెలిపారు. సున్నిపెంటలోని బయో డైవర్సిటీ కేంద్రంలో గురువారం ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్‌కు చెందిన ఎన్విరాన్‌మెంట్ డెవలప్‌మెంట్ ప్రొఫెసర్ మధువర్మ అటవీశాఖ సంచాలకులు శరవణన్, పలువురు డీఎఫ్‌ఓలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు నల్లమల వన్య ప్రాణులు, అడవుల్లోని విలువైన వనమూలికల విశిష్టత, అటవీ ఉత్పత్తులు, జీవ వైవిధ్య విశేషాలను ఆమెకు వివరించారు. నేషనల్ టైగర్స్, ఫారెస్ట్ కన్జర్వేషన్‌పై ఆమె అధ్యయనం చేయడంలో భాగంగా ఇక్కడకు వచ్చినట్లు అధికారులు తెలిపారు. 3 రోజుల పాటు సమీప అడవుల్లో ఆమె పర్యటించనున్నట్లు చెప్పారు.

ఎడతెగని ఈ-'పంచాయితీ'

(మొదటిపేజీ తరువాయి) 237 ప్రాంతాలను 2014లో ఈ-పంచాయతీలుగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీటి ఏర్పాటు సమయంలో ఒక్కో కార్యాలయానికి రూ.లక్షలు వెచ్చించి కంప్యూటర్, ముద్రణ పరికరాలను అందజేసింది. క్షేత్రస్థాయిలో సేవలందించేందుకు పంచాయతీ సాధారణ నిధుల నుంచి నగదు వెచ్చించి ఆపరేటర్లను నియమించుకోవాలంటూ అప్పట్లో ఉత్తర్వులు ఇచ్చింది. సంబంధిత ఆపరేటర్లు ప్రజలకు సేవలందించడంతోపాటు స్థానిక పంచాయతీ కార్యదర్శికి కంప్యూటర్‌పై అవగాహన కల్పించాల్సి ఉంది. కానీ, జిల్లాలో సక్రమంగా అమలుకు నోచుకోవడం లేదు. ఏడాది తర్వాత ఆపరేటర్లను తొలగించి ఈ-పంచాయతీ సేవలను కార్యదర్శి అందించేలా ఉత్తర్వులిచ్చారు. కానీ, జిల్లాలోని పలు ప్రాంతాల్లో సిబ్బంది కొరత వేధిస్తోంది. సమస్యను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం కొద్ది నెలలపాటు ఆపరేటర్లను నియమించుకోవాలని ఆదేశించింది. తక్కువ జీతాల నేపథ్యంలో చాలాచోట్ల ఆపరేటర్లు రాకపోవడంతో పరికరాలన్నీ నిరుపయోగంగా మారాయి.



ఇది ఆలూరు మండలం హత్తిబెళగల్ పంచాయతీ కార్యాలయం. ఏళ్ల కిందట ఈ-పంచాయతీగా మార్చారు. ఇక్కడ వేలాది రూపాయలు వెచ్చించి కంప్యూటర్లు ఏర్పాటు చేశారు. కానీ ప్రజలకు ఏమాత్రం సేవలందించడం లేదు. ఫలితంగా విలువైన పరికరాలన్నీ నిరుపయోగంగా మారాయి. మరమ్మతులు చేపట్టి ఉపయోగంలోకి తీసుకురావాల్సి ఉన్నా అధికారులు ఏమాత్రం దృష్టి సారించడం లేదు.

ఏయే సేవలందించాలంటే..

గృహ నిర్మాణానికి సంబంధించిన అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. ఇంటి, నీటి పన్ను వివరాలు, లేఅవుట్ అనుమతి, వివాహ ధ్రువీకరణ పత్రం, మ్యూటేషన్, ట్రేడ్ లైసెన్స్, వాల్యూయేషన్ పత్రం, ఎలాంటి సమస్య లేదన్న పత్రంతోపాటు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు.. ఇలా తొమ్మిది సేవలను ఈ-పంచాయతీల ద్వారా ప్రజలకు అందించాల్సి ఉంది. ప్రజల నుంచి వివరాలు తీసుకుని వాటిని అంతర్జాలంలో పొందుపరిచి అధికారి ఆమోదంతో సంబంధిత పత్రాన్ని జారీ చేయాల్సి ఉంటుంది. ఏ సేవ పొందాలన్నా ఆధార్‌కార్డు తప్పనిసరిగా ఉండాలి. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఆధార్ కార్డులు ఉన్నా పలువురు చరవాణి సంఖ్య సక్రమంగా ఇవ్వలేదు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు పొందాలంటే ఆధార్‌లో ఉన్న చరవాణికి ఓటీపీ వస్తుంది. అప్పుడే అంతర్జాలం ద్వారా జనన, మరణ ధ్రువీకరణ పత్రం చేతికి వస్తుంది. ఇది కూడా ఓ సమస్యగా మారుతోంది.

ఇష్టానుసారంగా గుర్తించేశారు..

జిల్లాలో ఈ-పంచాయతీలను సైతం అధికారులు ఇష్టానుసారంగా గుర్తించారు. నూతన పంచాయతీ భవనాలను ఎంపిక చేయకుండా ఒకే గది ఉన్నవాటిని గుర్తించేశారు. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో ప్రజలకు సక్రమమైన సేవలు అందడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు ప్రజలకు సాంకేతిక సేవలు అందించే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ మహోన్నత కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కానీ గ్రామీణ ప్రాంతాల్లో సాంకేతికతకు అడుగడుగునా ఆటంకం కలుగుతోంది. పలు ప్రాంతాల్లో ఇప్పటికీ విద్యుత్తు సమస్య వేధిస్తోంది. మరోవైపు సిగ్నళ్లు సైతం సరిగా అందకపోవడంతో ప్రజలు వివిధ పత్రాల నిమిత్తం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది.

కుంటుపడుతున్న అభివృద్ధి

జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఇన్‌ఛార్జుల పాలనే సాగుతోంది. ఒక్కో కార్యదర్శి మూడు, నాలుగు పంచాయతీ బాధ్యతలు నిర్వహించాల్సి వస్తుండటం గమనార్హం. ఫలితంగా ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. దీనికితోడు ప్రతి వారం సమావేశాలు, టెలి కాన్ఫరెన్సులు తదితరాలకు ఎక్కువ సమయం కేటాయించాల్సి వస్తోంది. సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడంతో ఆయా పంచాయతీల పరిధిలో అభివృద్ధి కుంటుపడుతోంది. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటన చేసి సమస్యలను గుర్తించకపోవడం.. పలువురు రెండు, మూడు కార్యాలయాల బాధ్యతలను చూడాల్సి రావడంతో గ్రామాల్లోని పరిస్థితులపై ఏమాత్రం అవగాహన ఉండడం లేదు. ఫలితంగా ప్రజలు నిత్యం పలు ఇబ్బందులతో సతమతమవుతూ కాలం గడపాల్సి వస్తోంది.



సాకేంతిక సమస్య వేధిస్తోంది

- రవికిశోర్, ఈవోఆర్డీ, హాలహర్వి

గ్రామీణ ప్రాంతాల్లో సాంకేతిక సమస్య తీవ్రంగా ఉంది. ఫలితంగా సేవలను సక్రమంగా అందించలేకపోతున్నాం. నిట్రవట్టి గ్రామ పంచాయతీకి సంబంధించిన కంప్యూటర్ మరమ్మతులకు గురైంది. దీనిపై ఉన్నతాధికారులకు నివేదించాం. ఒకే గది ఉండటంతో సమస్య తీవ్రంగా ఉంది. ఉన్నతాధికారులు దృష్టి సారించి నూతన భవనం ఏర్పాటు చేస్తే బాగుంటుంది. వీలైనంతవరకు ఈ-పంచాయతీ సేవలను ప్రతి ఒక్కరికి అందించేలా చర్యలు తీసుకుంటాం.

కొంత సమస్య ఉంది...

- పార్వతి, జిల్లా పంచాయతీ అధికారిణి

జిల్లాలో 237 పంచాయతీల ద్వారా ప్రజలకు ఈ-సేవలు అందుతున్నాయి. ప్రారంభంలో కంప్యూటర్ ఆపరేటర్లు ఉండటంతో మెరుగైన సేవలు అందించాం. ప్రస్తుతం పంచాయతీ కార్యదర్శులే ప్రజలకు సేవలు అందించాల్సి వస్తోంది. జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో పరికరాలు మరమ్మతులకు గురయ్యాయి. త్వరలో పంచాయతీవారీగా సమీక్ష నిర్వహించి సమస్య తీరుస్తాం.

కాల్వలో నీరు రాకున్నా.. కార్లలో జోరుగా షికారు

(మొదటిపేజీ తరువాయి) వాహన వసతి లేదు. మిగిలిన అందరికీ ఉంటుంది.

కొన్ని డివిజన్‌లు ఖాళీగా...

జిల్లాలో కొన్ని డివిజన్, సబ్‌డివిజన్‌లలో ఎలాంటి పనులు లేకపోవడంతో ఇంజినీర్లు ఖాళీగా కూర్చుంటున్నారు.

★ తుంగభద్ర దిగువకాల్వ కింద నీరు-చెట్టు కింద ఈఏడాది మొక్కుబడిగా కొన్ని పనులు ప్రతిపాదించారు. దీనికితోడు కాల్వకు నీటివిడుదల లేదు. ఈ డివిజన్ పరిధిలోని డీఈఈలకు పని లేకుండాపోయింది.


★ తెలుగుగంగ సర్కిల్ పరిధిలో 4 డివిజన్‌లున్నాయి. వీటిలో రెండింటిలో కొంతవరకు పనులున్నా.. మిగిలినవి ఖాళీగా ఉండాల్సి వస్తోంది. అంటే 8 మంది డీఈఈలు, ఇద్దరు ఈఈలకు అద్దె వాహనాలకు నిధులు చెల్లించాల్సి వస్తోంది. నెలకు రూ. 2.50 లక్షలు చెల్లిస్తున్నారు.

★ ఎస్ఆర్‌బీసీ-2 సర్కిల్ మరో రెండు డివిజన్‌లలో ఇదే పరిస్థితి నెలకొంటోంది.

★ కేసీ కాల్వ డివిజన్ పరిధిలో గతేడాది పనులు ఇప్పటికీ నత్తనడకన సాగుతున్నాయి. ఈ డివిజన్‌లో రెండు సబ్‌డివిజన్ ఇంజినీర్లు ఎలాంటి పనులు లేకున్నా.. వాహనాలు వినియోగిస్తున్నారు. కొందరు నెలలో కొన్ని రోజులు విధులు నిర్వహించి.. తమ సొంత పనులు చక్కబెట్టుకుంటున్నారు.

★ మరికొందరు ఇంజినీర్లు తమ సొంత వాహనాలనే అద్దెవిగా మార్చుకొని నెలకు రూ. 25 వేల బిల్లులు తీసుకుంటున్నా.. అధికారులు చూసీ చూడనట్లు ఉంటున్నారు.

★ జిల్లాలో కోట్ల రూపాయల విలువతో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టుల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించి.. అక్రమాలు వెలికి తీసి.. పకడ్బందీగా పనులు జరిగేలా చూడాల్సిన నాణ్యత నియంత్రణ విభాగాల పనితీరు అంతంతమాత్రంగానే ఉంటోంది. 4 డివిజన్లలో కొందరు ఇంజినీర్లు క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లడం లేదని.. ఈశాఖ సిబ్బందే చర్చించుకుంటున్నారు. మరి కొందరు సమీప జిల్లాలకు చెందిన వారు కావడం వల్ల.. చుట్టపు చూపులా.. వారానికి రెండు రోజులు విధులు నిర్వహిస్తున్నారు.



కర్నూలులోని సీఈ కార్యాలయం

గుర్తులు వచ్చేశాయి

(మొదటిపేజీ తరువాయి) గ్యాస్ స్టవ్, ముద్దం నాగనవీన్‌కు విద్యుత్తు స్తంభం, ఎన్.రఘునాథరెడ్డికి ఉంగరం గుర్తులను కేటాయించారు.

బరిలో ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు

నంద్యాలలో ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన అనంతరం మొత్తం 15 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇందులో గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలకు చెందిన ముగ్గురు పోటీ చేస్తుండగా, గుర్తులు పొందిన రాజకీయ పార్టీల నుంచి ఆరుగురు పోటీలో మిగిలారు. వీరు ఎలాంటి పార్టీలకు చెందని ఆరుగురు అభ్యర్థులు మాత్రం స్వతంత్రులుగా నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ప్రతి ఎన్నికల్లో రాజకీయ పార్టీలు అనుసరించే వ్యూహంలో భాగంగా స్వతంత్రులు పోటీ చేయడం ఆనవాయితీగా వస్తోంది. నంద్యాల ఉప ఎన్నిక తెదేపా, వైకాపాలకు ప్రతిష్ఠాత్మకంగా ఉండటం వల్ల పోలింగ్ ప్రక్రియ, ఏజెంట్ల అవసరాలకు ప్రధాన పార్టీల నాయకులే కొందరు తమ మద్దతుదారులను ఇలా స్వతంత్ర పార్టీల అభ్యర్థులుగా పోటీలో నిలుపుతున్నారు. స్వతంత్రులు కూడా కొందరు ఉనికిని చాటేందుకు ఎన్నికల్లో నిలిచారు. ప్రస్తుత ఎన్నికల్లో స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా నిలిచిన వారంతా నంద్యాల పట్టణానికి చెందినవారే కావడం గమనార్హం. స్వతంత్ర అభ్యర్థులుగా ఎస్ఎల్ కాంతారెడ్డి, పి.గురువయ్య, బి.నరసింహులు మాదిగ, ఎ.బాలసుబ్బయ్య, ముద్దం నాగనవీన్, ఎస్.రఘునాథరెడ్డి ఎన్నికల బరిలో నిలిచారు. ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టలేదని నిరసన వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ తరపున ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు మాదిగ నామినేషన్‌ను స్వతంత్ర అభ్యర్థిగా దాఖలు చేశారు. ఇక వికలాంగుల సమస్యలపై ప్రభుత్వానికి తెలియజెప్పేందుకు వికలాంగుల సమాఖ్య నాయకుడు, న్యాయవాది బాలసుబ్బయ్య పోటీలో ఉన్నారు. విద్యార్థుల సమస్యలపై ఎం.నాగనవీన్ పోటీ చేస్తున్నారు. కాగా మరో ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉండగా, గుర్తింపు పొందిన పార్టీలైన బీసీ యునైటెడ్ ఫ్రంట్ నుంచి అబ్దుల్ సత్తార్, రాయలసీమ పరిరక్షణ సమితి నుంచి భవనాశి పుల్లయ్య, సమాజ్‌వాదీ పార్టీ తరపున కె.రాఘవేంద్ర, నవతరం పార్టీ తరపున చిలకలూరిపేటకు చెందిన రావు సుబ్రహ్మణ్యం, రాజ్యాధికార పార్టీ తరపున వల్లిగట్ల రెడ్డప్ప, అన్న వైఎస్సార్ పార్టీ నుంచి కడపకు చెందిన మహబూబుబాషా పోటీ చేస్తున్నారు. ప్రచారం పెద్దగా లేకున్నా, పలు పర్యాయాలు ప్రధాన పార్టీల గెలుపోటములతోపాటు ఇతర అవసరాల్లో స్వతంత్రులు కీలక పాత్ర పోషిస్తారు. ఈ నేపథ్యంలో స్వతంత్రులను తమ వైపు తిప్పుకొనేందుకు కొందరు నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు.

భక్తుల చెంతకు భక్తసులభుడు





✦ మంత్రాలయం పురవీధుల్లో వైభవంగా మహారథం ఊరేగింపు

✦ తరలివచ్చిన భక్తజనం



నృత్యాలు చేస్తున్న మహిళలు

మంత్రాలయం, న్యూస్‌టుడే: రాఘవేంద్రస్వామి మహారథోత్సవం నేత్రపర్వంగా జరిగింది. వేలాదిగా తరలి వచ్చిన భక్తజనం మధ్య మంత్రాలయం పురవీధుల్లో మహారథం ఊరేగించారు. రథం ముందు భక్త బృందాల కీర్తనలు, నృత్యాలు, ప్రత్యేక వేశధారణలు ఆకట్టుకున్నాయి. అడుగడుగునా మహారథానికి కొబ్బరికాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

మంత్రాలయ తీరం భక్త జన సంద్రంగా మారింది. రాఘవేంద్రస్వామి 346వ ఆరాధనోత్సవాల్లో భాగంగా పీఠాధిపతి సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో గురువారం ఉత్తరారధన జరిగింది. దీన్ని పురస్కరించుకొని మహారథోత్సవం నిర్వహించారు. అలంకరించిన ప్రహ్లాదరాయలను పల్లకిలో ఊరేగింపుగా గురుసార్వభౌమ సంస్కృత విద్యాపీఠం వరకు తీసుకెళ్లారు. అక్కడ పూజల అనంతరం స్వామివారిని తిరిగి బృందావనం చెంతకు చేర్చారు. పీఠాధిపతి స్వామి బృందావనానికి, ఉత్సవమూర్తికి హారతి ఇచ్చి వసంతోత్సవం నిర్వహించారు. భక్తులపై రంగులు చల్లారు. మహారథంలో కొలువుదీర్చారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, తెదేపా నియోజకవర్గ బాధ్యుడు తిక్కారెడ్డి, భాజపా నియోజకవర్గ బాధ్యుడు గుడిసె శిన్నలతో రథానికి కొబ్బరికాయలు కొట్టించారు. హారతిచ్చి స్వాగతం పలికారు.

✦ **రాఘవేంద్రస్వామి మఠం నుంచి ముఖద్వారం, రాఘవేంద్ర కూడలి వరకు మహారథాన్ని మంత్రాలయం పురవీధుల్లో ఊరేగించారు. రథం ముందు భజనలు, యువతి, యువకుల నృత్యాలు చేశారు. 2.30గంటల వరకు ఊరేగింపు కొనసాగింది. హెలికాప్టర్ నుంచి పీఠాధిపతి సబుదేంద్రతీర్థులు మహారథంపై రెండు సార్లు పూల వర్షం కురిపించారు. అక్కడి నుంచే భక్తులను ఆశీర్వదించారు. కన్నడ భక్తుల ఆటలు, చిన్నారుల కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.**

✦ సంస్థాన పూజల్లో భాగంగా మూలరాముల పూజలు వైభవంగా నిర్వహించారు. బంగారు మండపంలో స్వామి వారిని ఉంచి ధూపదీప నైవేద్యం సమర్పించారు. పాదకానుకల ద్వారా నూతనంగా తయారు చేయించిన మూడు కిలోల బంగారు దీపార్థులను ఉంచారు. బృందావనానికి అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. ఉదయం జ్ఞాన యజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు.

✦ **మహారథోత్సవం కావడంతో చుట్టుపక్కల ప్రాంతాలు, ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఉదయం నుంచి రాత్రి వరకు మఠంలో స్వామి దర్శనార్థం వరసకట్టారు. గ్రామదేవత మంచాలమ్మ, రాఘవేంద్రస్వామి బృందావనాన్ని దర్శించుకొని ఉత్సవాల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.**

✦ శ్రీమఠం అధికారులు ఆప్త కార్యదర్శి సుయమీంద్రాచార్, మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు, ధార్మిక అధికారి శ్రీపతి, సహాయ మేనేజర్ ఐపీ నరసింహమూర్తి, పాఠశాల ప్రిన్సిపల్ ఎన్.వాదీరాజాచార్, ద్వారపాలక అనంతస్వామి, సీపీ స్వామి, హరి, హొన్నళ్లి వ్యాసరాజచార్ బిందుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

✦ **ఆదోని డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ డి.రాము, ఎస్సై శ్రీనివాసనాయక్ బందోబస్తు నిర్వహించారు.**

మంత్రాలయం పురవీధుల్లో మహారథం ఊరేగింపు

మంత్రాలయం దినదినాభివృద్ధి

రాఘవేంద్రస్వామి కొలువైన పుణ్యక్షేత్రం మంత్రాలయం దినదినాభివృద్ధి చెందుతోందని పీఠాధిపతి భక్తులకు సందేశమిచ్చారు. రాష్ట్రాల నుంచి దేశం, విదేశాలు ఖండాంతరాల్లో స్వామి మహిమలు విస్తరిస్తున్నాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా పలు చోట్ల స్వామి ఆరాధన ఉత్సవాలను జరుపుకుంటున్నారని తెలిపారు. భక్తసులభుడైన స్వామి ఇక్కడికి వచ్చిన ప్రతి భక్తుడి కోరికలను నెరవేస్తున్నారని తెలిపారు.



నకిలీ తేనె కొని మోసపోకండి

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: శ్రీశైలం దేవస్థానం పరిసర ప్రాంతాల్లో కొంతమంది కల్తీ తేనె అమ్ముతున్నారని, అది ఆరోగ్యానికి హానికరమని, దాన్ని కొని మోసపోవద్దని జీసీసీ డివిజనల్ మేనేజర్ శర్మ చెప్పారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఇలా కల్తీతేనె అమ్మేవారు ఎక్కువయ్యారన్నారు. ఎప్పటికప్పుడు దాడులు చేసి అటువంటి వారిని పట్టుకొని కల్తీ తేనె విక్రయాలను నిరోధిస్తున్నామన్నారు. స్వచ్ఛమైన తేనె జీసీసీ అమ్ముతోందని, దాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శ్రీశైలం దేవస్థానానికి పలు ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారని, ఇక్కడ తేనె చూసి మురిసిపోయి కొంటున్నారని అన్నారు. అది కల్తీదని వారికి తెలియకపోవడం, తక్కువధరకు దొరుకుతుండడంతో వారంతా కొనుగోలు చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. చిన్నారుట్ల, తుమ్మలబైలు ప్రాంతాల్లో గిరిజనేతర మహిళలు ఇలా విక్రయాలు చేస్తుండడం గమనించామన్నారు. నకిలీ తేనె తయారీలో పంచదార, పాలు, సోపు, అరటి, పట్టిక వంటివి వినియోగిస్తున్నట్లు తెలుసుకొన్నామన్నారు. ఇది ఆరోగ్యానికి హానికరమన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, యాత్రికులు దీన్ని ఎక్కువమంది కొంటూ మోసపోతున్నారని తెలిపారు. స్వచ్ఛమైన తేనె శ్రీశైలం దేవస్థానం మ్యూజియం, సున్నిపెంట గిరిజన సమీకృత కార్యాలయం, దోర్నాల సొసైటీ కార్యాలయంలో విక్రయిస్తున్నట్లు చెప్పారు.



డివిజనల్ మేనేజర్ శర్మ



స్వచ్ఛమైన తేనె ఇలా..



రోడ్డు పక్కన అమ్ముతున్న కల్తీ తేనె

టెన్నీకాయిట్ ఎంపిక పోటీలు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక యునైటెడ్ క్లబ్‌లో గురువారం టెన్నికాయిట్ జిల్లా ఎంపిక పోటీలను క్లబ్ కోశాధికారి సుధాకర్ బాబు ప్రారంభించారు. సంఘం కార్యదర్శి ఎం.ఎ.రవూఫ్ మాట్లాడుతూ జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 19 నుంచి 21వ తేదీల్లో కదిరిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని వెల్లడించారు. అనంతరం జట్టును ప్రకటించారు. జట్టులో

☛ బాలుర విభాగంలో రెహమాన్, జయంత్, కల్యాణ్, మధు, వెంకట్, రాకేష్‌లు, బాలికల విభాగంలో రోజమ్మ, లక్ష్మి, దీపిక, గాయత్రి, అక్షయ, సాహ్రిన్, అనూష, గీతలను ఎంపిక చేశారు. రాష్ట్ర సెపక్ తక్రా సంఘం కార్యదర్శి శ్రీనివాసులు, క్లబ్ కార్యదర్శి క్రిష్టఫర్, సంజన్న, ఈశ్వర్, నాగరత్నమయ్య, చిన్నసుంకన్న, పాల్, బ్రహ్మ, రాహుల్, రవి తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం

ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటం: యూటీఎఫ్

ఆత్మకూరు గ్రామీణ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూనే ఉంటామని యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనార్ధన్‌రావు అన్నారు. స్థానిక కార్యాలయంలో గురువారం యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు, యూటీఎఫ్ కార్యకర్తలు సామాజిక స్పృహతో పనిచేసి సమ సమాజ స్థాపనకు కృషిచేయాలన్నారు.

సమ దుస్తుల పంపిణీ

ఆత్మకూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మండల పరిధిలో విద్యార్థులకు 9,238 సమ వస్త్రాలు పంపిణీ చేసినట్లు మండల విద్యాధికారి జానకిరాం తెలిపారు. స్థానిక మండల వనరుల కేంద్రంలో గురువారం వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమదుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు వెంటనే విద్యార్థులకు వాటిని అందజేయాలన్నారు. ఒక్కో విద్యార్థికి రెండు జతల చొప్పున పంపిణీ చేయాలన్నారు.

తెరపై ఈనాడు

లక్ష్మీరంగా: నేనే రాజు నేనే మంత్రి, **రంగమహల్:** జయజానకి నాయక, **షిర్డీసాయి:** లై

కూరగాయల ధరలు

(గురువారం, కిలో రూ.లలో): టమోటా 40, పచ్చిమిర్చి 50, వంకాయ 30, బెండకాయ 30, ఉల్లిగడ్డ 30, క్యారెట్ 50, బీట్‌రూట్ 40, చౌళెకాయ 30, కాలిఫ్లవర్ 30, బీన్స్ 80, బీరకాయ 25, కాకరకాయ 40, నిమ్మకాయలు వంద 150, అల్లం 60, చిక్కుడు 60, ముల్లంగి 30, దొండకాయ 25, బంగాళదుంప 25

మాంసం ధరలు

(కిలో రూ.లలో) కోడిమాంసం 140, తోలుతీసిన కోడి మాంసం 160, పొట్టేలు మాంసం 450, చేపలు 80, కోడి గుడ్లు వంద రూ. 400

నిత్యావసర వస్తువుల ధరలు

(కిలో రూ.లలో) సోనామసూరి బియ్యం 50, జొన్నలు 24, పామాయిల్ 62, వేరుశనగ నూనె 110, చక్కెర, 52, కందిబేడలు 58, తాండూరు బేడలు 70, శనగబేడలు 90, ఉప్మారవ్వ 40, బాంబేరవ్వ 38, మైదాపిండి 32, గోధుమపిండి 28, పప్పులు 90, వేరుశనగ విత్తనాలు 100, బెల్లం 52, కొబ్బెర 100, ధనియాలు 120, చింత పండు 150, వెల్లుల్లి 80, మినప బేడలు 100

పురపాలక అధికారుల ఫోన్ నంబర్లు

కమిషనరు:	99080 45558
ఇంజినీరు:	90524 37975
శానిటరీ ఇన్‌స్పెక్టరు:	99084 95554
పట్టణ ప్రణాళిక:	99083 85558
మెప్మా:	94928 31840
పన్నులు:	89785 91398
శానిటరీ మేస్త్రీ:	99081 55592
నీటి సరఫరా:	99082 25552


రహదారి సూత్రాలు పాటించాలి

వెలుగోడు, న్యూస్‌టుడే: వాహన చోదకులు రహదారి నిబంధనలు పాటించాలని ఎస్సై ప్రవీణ్‌కుమార్‌రెడ్డి సూచించారు. గురువారం రాత్రి స్థానిక పెట్రోల్ బంకు సమీపంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతివేగం ప్రమాదకరమని సూచించారు. మద్యం తాగి, చరవాణిలో మాట్లాడుతూ వాహనాలు నడపరాదన్నారు. ద్విచక్రవాహనాలు నడిపే వారు తప్పనిసరిగా శిరస్త్రాణాలు ధరించాలన్నారు. నిబంధనలు పాటించని 20 వాహనాలపై కేసులు నమోదు చేసి రూ.4,200లు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పురపాలికలో నిర్మాణాలకు అనుమతులు తప్పనిసరి

ఆత్మకూరు పట్టణం: నగర పంచాయతీలు, పురపాలికల్లో నిర్మించుకుంటున్న భవనాలు, ఇళ్లు, బహుళ అంతస్తులకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలని జిల్లా పట్టణ ప్రణాళిక అధికారిణి సంధ్య సూచించారు. గురువారం ఆత్మకూరులో పర్యటించి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న కట్టడాలను పరిశీలించి కూల్చివేయించారు. ఈ సందర్భంగా సంధ్య మాట్లాడుతూ అనుమతులు తీసుకోవటం వల్ల పురపాలికలకు ఆదాయం సమకూరుతుందని, ఈ నిధులను ప్రజల అభివృద్ధికి వినియోగించుకోవచ్చునన్నారు. అనుమతి లేకుండా నిర్మించిన కట్టడాలను కూల్చివేస్తామన్నారు. పట్టణంలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న అయిదు కట్టడాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక సూపర్‌వైజర్లు శివడునాయక్, మూర్తి, రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

24 గంటల వైద్య సలహాలకు 104కు ఫోన్ చేయండి



ఈ చిత్రంలో అగుపిస్తున్న వీధి దీపం పాత ఈద్గా ఎదురుగా ఉంది. ఇదే వరుసలో ఉన్న మూడు వీధి దీపాలు మరమ్మతులకు గురై నెల రోజులైనా, కార్మికులకు విన్నవించినా పట్టించుకోలేదని వలి అనే వ్యక్తి చిత్రాన్ని వాట్సప్ దృష్టికి తీసుకొచ్చాడు. ఈ సమస్యను జులై నెల 24వ తేదీన ఈనాడు ప్రచురించింది. ఇందుకు స్పందించిన విద్యుత్తు విభాగం కార్మికులు వారంరోజుల తర్వాత వీధి దీపాలకు మరమ్మతులు చేసి వెలుగులు నింపారు.



ఈ చిత్రంలో పైపులైను నుంచి నీళ్లు లీకవుతున్న ప్రదేశం నంద్యాల మలుపులో మోమిన్ మసీదు ఎదురుగా ఉంది. పైపులకు రంధ్రం ఏర్పడటంతో నీళ్లు అధికంగా వృథాపోవటం, మలినమవుతున్నాయి. పైపులైను నుంచి వచ్చే నీటిని తాగుతున్నామనీ, శరీరంపై దద్దుర్లు ఏర్పడుతున్నాయని మజీద్ అనే వ్యక్తి సమస్యను పంపించాడు. ఈ సమస్యను జులై నెల 21వ తేదీన ప్రచురించగా నాలుగు రోజుల తర్వాత కార్మికులు లీకేజీలకు మరమ్మతులు చేశారు.


ప్రజలు సంధించారు.. అధికారులు స్పందించారు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: నగర పంచాయతీ ప్రజలు తమ సమస్యలను ఈనాడు వాట్సప్‌కు సంధించారు. అధికారులు స్పందించి ఆ సమస్యలకు పరిష్కారం చూపించారు. నగర పంచాయతీలో నెలకొన్న చిన్న చిన్న సమస్యలపై ఈనాడు వాట్సప్‌కు వచ్చిన సమస్యల పరిష్కారంపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించి పరిష్కరిస్తున్నారు. వీధి దీపాలు, మురుగు కాల్వలు, చెత్తాచెదారం శుభ్రం చేయటం, పైపులైను లీకేజీల వంటి సమస్యలను ప్రజలు ఈనాడు వాట్సప్ 90149 09024కు పంపుతున్నారు. ఇకపైనా ఇటువంటి సమస్యలను వాట్సప్‌కు పంపించి పరిష్కారం పొందండి.

వాట్సప్‌తో
సమస్యలకు పెడదాం చెక్



ఈ చిత్రంలో వ్యర్థాలు, చెత్తాచెదారంతో అగుపిస్తున్న ప్రదేశం పాత బస్టాండులో ఉంది. వ్యర్థాలకు తోడు వర్షపు నీరు చేరటంతో బురదమయమై దుర్గంధభరితమయింది. ఈ సమస్యపై జూన్ నెల 25వ తేదీన కథనాన్ని ప్రచురించింది. ఇందుకు స్పందించిన పారిశుద్ధ్య అధికారులు మరుసటి రోజే చెత్తాచెదారం, వ్యర్థాలు తొలగించటంతో దుకాణదారులు, మెకానిక్‌లు హర్షం వ్యక్తం చేశారు.



ఈ చిత్రంలో అగుపిస్తున్న ప్రదేశం దుద్యాల రస్తాలో విజయవాణి పబ్లిక్ పాఠశాల సమీపంలో ఉంది. పాఠశాల చుట్టూ వర్షపు నీరు నిల్వ ఉండటం, పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. ఈ ప్రదేశంలో ఉన్న వీధి దీపం వెలగకపోవటంతో పరిసరాలు చీకటిగా ఉన్నాయి. ఈ సమస్యను వాట్సప్ జులై 21వ తేదీన ప్రచురించింది. ఇందుకు స్పందించిన పురపాలక అధికారులు వారం తర్వాత వీధి దీపం ఏర్పాటు చేయించారు.

నిత్యాన్నదానం ప్రారంభం

శ్రీశైలం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలోని పాతాళగంగ రోడ్డులోని శ్రీదత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో గురువారం నుంచి నిత్యాన్నదానాన్ని ప్రారంభించినట్లు ఆశ్రమ పీఠాధిపతి వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్ తెలిపారు. శ్రీశైల జగద్గురు పీఠాధిపతి చెన్నసిద్ధారామ పండితారాధ్య శివాచార్య మహాస్వామి దీన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ట్రస్టు అధ్యక్షులు మాధవరెడ్డి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న విద్యార్థులు

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

వెలుగోడు, న్యూస్‌టుడే: విద్యార్థులు చిన్నతనం నుంచే మొక్కలు నాటి సంరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని ఏబీవీపీ నేతలు నవీన్, బ్రహ్మంలు అన్నారు. గురువారం పట్టణ శివారులోని ఆదర్శ పాఠశాల ఆవరణలో వారు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలన్నారు. వాతావరణ కాలుష్యాన్ని దెబ్బతినకుండా అన్ని ప్రభుత్వపాఠశాలల మైదానాలలో మొక్కలు నాటి సంరక్షించాలని తీర్మానం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల కమిటీ బాధ్యులు వసీం, మాలిక్, సుస్మితా, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.



గ్రామాలకు ఆర్టీసీ బస్సులు రావడం లేదు. తిరిగే అరకొర బస్సులు వేళలు సక్రమంగా పాటించడంలేదు. దీంతో ప్రజలకు ఆటోలే శరణ్యమవుతున్నాయి. ప్రమాదమైనా వాటినే ఆశ్రయిస్తున్నారు. బస్సు వచ్చినా ప్రజలు ఆదరించకపోవడానికి యాజమాన్యచర్యలూ ఓ కారణమే. ఎప్పుడు వస్తాయో, ఎప్పటికి వెళ్తాయో నమ్మలేని ప్రజలు వాటిలో ప్రయాణానికి సుముఖత చూపడం లేదనడానికి ఈ చిత్రాలే నిదర్శనం. వెలుగోడు మార్గంలో కనిపించిన ఈ చిత్రాలను 'న్యూస్‌టుడే' క్లిక్ మనిపించింది. **-న్యూస్‌టుడే, వెలుగోడు**

శ్రీశైలం

24 గంటల అత్యవసర వైద్య సేవలకు 108కు ఫోన్ చేయండి

జియో ట్యాగింగ్ పూర్తి చేయాలి

కొత్తపల్లి (ఆత్మకూరు గ్రామీణ) న్యూస్‌టుడే: మండల పరిధిలోని అన్నిగ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు జియోట్యాగింగ్ పూర్తిచేయాలని ఎంపీడీవో కమలాకర్ ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా మంది ఇంటి పన్నులు చెల్లించట్లేదని, ఈ విషయమై దృష్టిపెట్టి వందశాతం వసూలయ్యేలా చూడాలన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



ఆత్మకూరు: ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

ఆత్మకూరు గ్రామీణ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు దినేష్, మోలే శివశంకర్‌లు అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్త బంద్‌లో భాగంగా గురువారం ఆత్మకూరు డివిజన్ పరిధిలో విద్యా సంస్థల బంద్ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు మృగ్యమయ్యాయన్నారు. ప్రభుత్వ వసతి గృహాలను మూసివేస్తూ పేదలకు విద్యను అందని ద్రాక్షగా మారుస్తున్నారన్నారు. పెండింగ్‌లో ఉన్న ఉపకారవేతనాలు, ఫీజ్ రీఎంబర్స్‌మెంట్ నిధులను ఇంత వరకు విడుదల చేయలేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించాలకి కోరారు. అంతకుముందు పట్టణంలో ప్రదర్శన చేశారు.

పాఠశాలల మూత

వెలుగోడు: ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని విద్యార్థిసంఘాల నాయకులు పేర్కొన్నారు. పలు విద్యార్థిసంఘాల ఆధ్వర్యంలో గురువారం మండలంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. బంద్‌తో పాఠశాలలు మూతపడ్డాయి. పాఠశాలకు సెలవు రావడంతో విద్యార్థులు పాఠశాల ఆవరణలో క్రీడలు ఆడుకుంటూ ఉల్లాసంగా గడిపారు.

సున్నిపెంట సర్కిల్: సున్నిపెంటలో గురువారం విద్యాసంస్థలన్నీ మూతపడ్డాయి. ఎస్.ఎఫ్.ఐ. ఆధ్వర్యంలో ఈ బంద్ జరిగింది. శ్రీశైలం మండల విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షుడు జి.సుభాష్ మాట్లాడుతూ హైస్కూల్, జూనియర్ కాలేజి, డిగ్రీ కాలేజీలో ఖాళీగా వున్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఆపై ప్రదర్శనగా తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి తహసీల్దారు శ్రీనివాసులుకి వినతి పత్రం సమర్పించారు.



వెలుగోడు: బంద్‌తో మూతపడిన పాఠశాల

మెరుగైన సేవలందించడమే లక్ష్యం



హనుమంతు

సున్నిపెంట, న్యూస్‌టుడే: బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యమని జేటీవో పి.హనుమంతు అన్నారు. కోడుమూరు నుంచి బదిలీపై ఆయన శ్రీశైలానికి వచ్చారు. గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైలం పుణ్యక్షేత్రంలో సేవలు మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకొంటామన్నారు. ఇక్కడి జేటీవో జనార్దన్ బదిలీపై బనగానపల్లెకు వెళ్లారు.

దోమల నివారణకు పిచికారీ

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: దోమల నివారణకు అన్ని వీధుల్లో డీడీటీ పిచికారీ చేయిస్తున్నామని పారిశుద్ధ్య విభాగాన్ని పర్యవేక్షిస్తున్న హుసేనమ్మ తెలిపారు. గురువారం ఆమె సిబ్బందితో దగ్గరుండి ఈ పనులు చేయించారు.

కొండచిలువలను అడవిలో వదిలిన అటవీశాఖ

మహానంది, న్యూస్‌టుడే: మహానంది మండలంలోని రెండు గ్రామాల్లో ప్రజలకు కనిపించిన రెండు కొండచిలువలను అటవీశాఖ సిబ్బంది గురువారం నల్లమల అడవిలో వదిలారు. యం.తిమ్మాపురం దళితకాలనీలోని ఔట బాలుడు ఇంటి వద్ద ఒకటి, అల్లినగరం గ్రామంలో మరొకటి బుధవారం రాత్రి కనిపించాయి. వెంటనే అక్కడి ప్రజలు అటవీశాఖకు సమాచారం అందించారు. దీంతో డీఆర్వో వేణు ప్రసాద్, ఎఫ్‌బీవో సువర్ణ, ఏబీవో ఫక్రుద్దీన్‌లు వాటిని విడివిడిగా వాహనాల్లో తీసుకెళ్లి మిరపకాయల తిప్పలో ఒకటి, మహానందిఫారం సమీపంలోని తెలుగుగంగ ప్రధాన కాల్వ ఆవలి భాగంలో మరొకదాన్ని వదిలారని అటవీ అధికారి అబ్దుల్‌ఖాదర్ తెలిపారు.

మహానందీశుని దర్శించి తరించాం

మహానంది: మహానందీశుని దర్శించుకొని తరించామని ప్రకాశం జిల్లా రాచర్ల గ్రామానికి చెందిన భక్తులు అన్నారు. దివ్యదర్శనం కార్యక్రమంలో భాగంగా వారు గురువారం మహానందికి వచ్చారు. పవిత్ర రుద్రగుండం పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం క్షేత్రంలోని శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివార్లను దర్శించుకొని పూజించారు. దేవస్థానం సిబ్బంది భక్తులందరికీ అభిషేక మండపంలో తీర్థప్రసాదాలు అందజేసి సత్కరించారు.



దర్శనానికి వచ్చిన భక్తులు

'నవచండీయాగం పేరుతో ప్రజాధనం స్వాహా'

కొత్తపల్లి (ఆత్మకూరు గ్రామీణ), న్యూస్‌టుడే: కొత్తపల్లి మండలం శివపురం గ్రామం కొలనుభారతీదేవి ఆలయంలో నిర్వహించిన నవచండీయాగంలో ప్రజల నుంచి వసూలు చేసిన సొమ్మును ఆలయ కమిటీ ఛైర్మన్, సిబ్బంది, కమిటీ సభ్యులు స్వాహా చేసినట్లు గ్రామానికి చెందిన రామకృష్ణుడు, నాగార్జునగౌడ్, జగదీష్‌లు ఆరోపించారు. గురువారం వారు మాట్లాడుతూ చండీయాగం పేరుతో ప్రజల వద్ద నుంచి వసూలు చేసిన సొమ్ములో దాదాపు రూ.లక్ష స్వాహా చేసి యాగం తూతూ మంత్రంగా నిర్వహించారన్నారు. క్షేత్రానికి వచ్చిన భక్తులకు అన్నదాన ఏర్పాట్లపై ప్రశ్నించగా వాల్మీకి సత్రానికి ఒక ప్యాకెట్ బియ్యం ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. 1995లో అక్కడ కొండపల్లి పెద్ద పుల్లయ్య సత్రంను నిర్మించారని, 2014 నుంచి వాల్మీకి అన్నదాన సత్రంగా నడుపుకొంటున్నామని అన్నారు. ఆలయ ఛైర్మన్ చంద్రశేఖర్‌యాదవ్ 2017 వసంత పంచమి సందర్భంగా ఆ సత్రంలో కాశిరెడ్డినాయన భక్తులు ఉంటారని చెప్పి తహసీల్దారు ఆధ్వర్యంలో తాళాలు తీసుకున్నారన్నారు. వసంత పంచమి తర్వాత తాళాలు అడగ్గా యాదవులు అన్నదాన సత్రం నిర్వహించుకుంటారని చెప్పారన్నారు. అక్షరాభ్యాసానికి వచ్చిన బియ్యంతో రెండు మాసాలు అన్నదానం చేసి ఆపై నిలిపివేశారన్నారు. వాల్మీకి అన్నదాన సత్రం ఆధ్వర్యంలో నియోజకవర్గ బాధ్యులు మాండ్ర శివానందరెడ్డిని కలసి సమస్యను తెలపగా తాళాలు ఇవ్వాల్సిందిగా సూచించారన్నారు. దేవస్థానం ఈవోను అడగ్గా శివానందరెడ్డికి నాలుగు రోజుల తర్వాత ఇస్తానని చెప్పారన్నారు. తాళాలు ఇవ్వకపోవడంతో పగులగొట్టి మా తాళం వేశామని, ఎలాంటి వస్తువులు అపహరించకున్నా తప్పుడు ఫిర్యాదులు చేసినట్లు వాపోయారు. ఈ విషయమై పూర్తిస్థాయి దర్యాప్తు చేసి న్యాయం చేయాలని వారు కోరారు.

కొనసాగుతున్న నిరాహార దీక్షలు

మహానందిఫారం (మహానంది), న్యూస్‌టుడే: రైతులను అభివృద్ధి మార్గంలో నడిపించడమే ప్రధాన లక్ష్యమని విద్యార్థులంతా తెలిపారు. మహానంది మండలం మహానందిఫారంలోని ఆచార్య ఎన్‌జీరంగా వ్యవసాయ విద్యార్థుల రిలే నిరాహార దీక్షలు గురువారం 8వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారంతా మోకాళ్లపై నడిచి, కూర్చొని జీవో నంబరు 64ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.




మోకాళ్లపై కూర్చొని విద్యార్థుల నిరసన

వృత్తి బోధన... ప్రవృత్తి రచన

మాతృభాషకు సేవచేస్తూ కన్నతల్లి రుణం తీర్చుకుంటున్నారు నీలకంఠమాచారి. వృత్తి రీత్యా ఉపాధ్యాయుడైన ఆయన ప్రవృత్తి ఆశు కవితలు రాయడం. తెలుగుభాషా ప్రాభవం, విలువలు, ఉగాది స్వాగతం, మానవతా నీవెక్కడ, సంస్కరణవాది గురజాడ సమాజాన్ని చైతన్య పరిచే విధంగా కవితా రచనలు ఎంతో కీర్తిని తీసుకొచ్చాయి. మహానంది మండల కేంద్రం యం.తిమ్మాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న ఆయన సేవలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

- న్యూస్‌టుడే, మహానంది



మహానందిలో కవితాస్పర్శ పుస్తకావిష్కరణలో అధికారులు సినీ కవి మనాశ్రీతో సత్కారం పొందుతూ.. (దాచిన చిత్రం)

జిల్లాలోని కోవెలకంట్లకు చెందిన లద్దగిరి సంజీవరాయుడు, ఆదిలక్ష్మమ్మ దంపతులకు నీలకంఠమాచారి 1960లో జన్మించారు. ప్రభుత్వ బడుల్లోనే విద్యాభ్యాసం సాగించారు. 1982వ సంవత్సరం ఫిబ్రవరిలో తొలిసారిగా ఉపాధ్యాయుడుగా మహానంది మండల కేంద్రం యం.తిమ్మాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉద్యోగప్రస్థానాన్ని ప్రారంభించారు. ఇప్పటివరకు వెలుగోడు, మాయలూరు, పోలూరు, కొండుపల్లె గ్రామాల్లో చేశాక తిమ్మాపురంలో రెండవసారి ఉద్యోగాన్ని చేస్తున్నారు.

★ **కవితారచనలకు స్ఫూర్తి శ్రీశ్రీ:** మాతృభాషపై ఉన్న అభిమానం, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాలొనేవారు. కోవెలకుంట్లలోని సాంస్కృతిక కళాకుముద్వతి నిర్వహించే వివిధ కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థులకు స్ఫూర్తి కలిగించారు.

★ **సామాజిక సేవాకార్యక్రమాలు:** స్వచ్ఛభారత్, జన్మభూమి, జాతీయ పల్స్‌పోలియో, నీరు-మీరు, బడిబాట, పర్యావరణం పరిరక్షణ, ప్రకృతి సమతుల్యత వంటి పలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడం. తన ఆశుకవితలతో తెలుగుభాషకు సేవచేస్తున్నారు. విద్యార్థులను చైతన్యం చేసేలా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు.

భావితరాలకు స్ఫూర్తికావాలి

-ఎల్.ఎన్.నీలకంఠమాచారి, కవి, ఉపాధ్యాయుడు



నా కవితా రచనలు భావితరాలకు స్ఫూర్తికావాలి. తెలుగుభాషాభిమానిగా తెలుగుభాష ఉన్నతికి ఎల్లప్పుడు కృషిచేస్తాను. అమ్మభాష పట్ల అనురక్తిని కలిగించడానికి అనేక సాహితీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నా. ప్రముఖులు, కవుల జయంతులు, వర్ధంతుల్లో పాల్గొంటూ నా కవితల ద్వారా స్ఫూర్తిదాయకంగా, అనుసరణీయ మార్గాలను నేటితరానికి తెలియజేస్తున్నాను. సామాజిక స్పృహను కలిగించడానికి మనస్ఫూర్తిగా కృషిచేస్తాను.

అవార్డులు... సన్మానాలు

★ 2013లో సమైక్యాంధ్ర ఉద్యమంలో నంద్యాల జేఏసీ చేత సన్మానం.

★ 2015లో మహానందీశ్వరస్వామిపై రాసిన రాష్ట్రస్థాయి కవితల పోటీల్లోని 'కవితాస్పర్శ' పుస్తక సంపుటిలో ఐదు కవితలకు చోటు లభించడం. ప్రత్యేక బహుమతులకు ఎంపిక కావడం, అక్కడ సినీగేయ రచయిత మనాశ్రీతో సన్మానం.

★ 2015లో తెలుగుభాషా దినోత్సవంలో తెలుగు పండిత పరిషత్ నిర్వహించిన రాష్ట్రస్థాయి కవితా పోటీల్లో తృతీయ స్థానం, సన్మానం.

★ అదే ఏడాది జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడుగా జిల్లా కలెక్టర్‌తో సన్మానాన్ని అందుకోవడం.


★ విజయవాడలోని మానస కళాసాంస్కృతిక సంస్థ ద్వారా జాతీయ కవితా పురస్కారం

★ ప్రొద్దుటూరి వేమన సాహితీ సంస్థ నిర్వహించిన శతాధిక కవి సమ్మేళనంలో అందుకొన్న పురస్కారం

★ కొలిమిగుండ్లలో కళాసాహితీ స్రవంతి సంస్థ ఆధ్వర్యంలో శతాధిక కవిసమ్మేళనంలో సన్మానం

★ 2017లో కేంద్రసాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో శతాధిక కవి సమ్మేళనంలో పాల్గొని 'ఉత్తమ కవి'గా ప్రశంసాపత్రాలు అందుకోవడం. ఇదే సంవత్సరం తితిదే నిర్వహించిన కవి సమ్మేళనంలో రాష్ట్రస్థాయి పురస్కారం అందుకొన్నారు.





పూజలందుకుంటున్న ఈరన్న స్వామి

ఈరన్న క్షేత్రం ఆధ్యాత్మిక శోభితం

ఆలయ పరిసరాల్లో భక్తులు

■ శ్రావణ ఉత్సవాల్లో మూడో గురువారం

■ వేల సంఖ్యలో తరలివచ్చిన భక్తులు

ఉరుకుంద(కౌతాళం), న్యూస్‌టుడే: వేలాది భక్తులు, తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు దర్శనవరసల రద్దీ, ఎటుచూసినా నైవేద్య వంటకాలు, ఈరన్న నామస్మరణతో ఉరుకుంద క్షేత్రం అణువణువూ ఆధ్యాత్మిక తన్మయత్వంతో నిండిపోయింది. శ్రావణమాసం మూడో గురువారాన్ని పురస్కరించుకొని విశేష సంఖ్యలో భక్తులు రావడంతో క్షేత్రంలో నెలకొన్న ఉత్సవాల వైభవం ఇది.

విశేష అలంకరణ: స్వామివారి ఉత్సవాలు, ఇష్టవారం సందర్భంగా అర్చకులు వెండి తొడుగు, వివిధ రకాల పూలతో చేపట్టిన విశేష అలంకరణలో స్వామివారి మూలవిరాట్ దేదీప్యమానంగా వెలుగొందింది. సుప్రభాత సేవ, వేదపండితులు మురళి మోహన్ శర్మ వేదాపారాయణంతో దర్శనాలు ప్రారంభమయ్యాయి. అంతకుముందు ప్రధాన అర్చకులు ఈరప్ప స్వామి ఆధ్వర్యంలో అర్చక బృందం స్వామివారికి పంచామృతాభిషేకాలు, నాగపూజ, గోపూజ, వృక్ష పూజలు చేపట్టారు. మధ్యాహ్నం మహానైవేద్యం, రాత్రి మహా మంగళహారతి వరకు పూజలు, నామార్చనలు కొనసాగాయి.

సందడే సందడి : ఆలయ పరిసరాలు, చుట్టూ అరకిలోమీటరు వరకు అన్ని మార్గాల్లోని పంటపొలాలు భక్తుల విడిదితో కిక్కిరిసాయి. మిఠాయి, గాజుల దుకాణాలు, ఆటల యంత్రాల వద్ద ఎక్కువ సంఖ్యలో చేరడంతో రద్దీ నెలకొంది. ఆచారం ప్రకారం నైవేద్యాల కోసం భక్తులు కట్టెలు, వంట సామగ్రి మూటకట్టుకుని నెత్తిన పెట్టుకొని వస్తున్న తీరు జానపద ఉత్సవంలా కనిపించింది. అధిక సంఖ్యలో భక్తులు పరిసరాల్లోనే నైవేద్యాలతో వంటలు చేసి అక్కడే సమర్పించుకున్నారు. జనివారాన్ని ధరించి నిష్ఠతో స్వామివారిని దర్శించుకున్నారు. పిల్లలు దిగువ కాల్వల్లో, ఆట యంత్రాల వద్ద ఉత్సాహంగా ఆటలాడుకున్నారు. కుటుంబ సమేతంగా పొలాల్లో, కొండలపై భోజనాలు చేస్తూ సరదాగా గడిపారు. కర్నూలుకు చెందిన జితేంద్ర 100 గ్రాముల వెండి తట్టను స్వామివారికి సమర్పించుకున్నారు.



నైవేద్య వంటల్లో భక్తులు



ఆట యంత్రాల వద్ద ..

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

■ ఈనెల 15లోపు అటల్ టింకరింగ్, ఇన్‌స్పైర్‌కు దరఖాస్తు చేయాలి ■ జిల్లా విద్యాధికారి తహెరాసుల్తాన

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అందుకు ఆదర్శ పాఠశాల సిబ్బంది ప్రణాళికాబద్ధంగా విధులు నిర్వర్తించాలని జిల్లా విద్యాశాఖాధికారి తహెరాసుల్తాన పేర్కొన్నారు. గురువారం స్థానిక సర్వశిక్ష అభియాన్ సమావేశ భవనంలో ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాళ్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా విద్యాధికారి మాట్లాడుతూ పాఠశాలలో ఫర్నీచర్, మౌలిక సదుపాయాలు, ప్రయోగశాల, తరగతి గదుల నిర్మాణాలు ఉన్నాయని, అందుకే అటల్ టింకరింగ్ పథకానికి ఎంపికయ్యేందుకు అవకాశం ఉందన్నారు. సంబంధిత ఉపాధ్యాయులు తప్పకుండా ఈ రెండింటిలో ప్రవేశానికి ఈనెల 15లోపు దరఖాస్తులు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల బోధనా విధానం, సౌకర్యాల పరిశీలనకు ప్రభుత్వ విద్యాశాఖ నుంచి ఈనెల 16న బృందం రానుందని, వీరు రెండు రోజుల పాటుగా ఎంపిక చేసిన 20 పాఠశాలలను తనిఖీలు చేస్తారన్నారు. నంద్యాల, డోన్ అరవిందా, నాగభూషణం, ఆర్ఎంఎస్ఎ ఉపవిద్యాధికారి రాజకుమారి, ఆదర్శ పాఠశాలల ఏడీ కృష్ణకుమారి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విద్యాధికారి తహెరాసుల్తాన

విద్యాసంస్థల్లో సమస్యలు పరిష్కరించాలి

కర్నూలు బీక్యాంపు, న్యూస్‌టుడే: విద్యా సంస్థల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు నేపథ్యంలో జిల్లా నాయకులు కలెక్టరేట్ వద్ద ర్యాలీ నిర్వహించి.. ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, ఆనంద్‌లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాల ఎత్తివేత నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని కొనసాగించి.. తెలుగు గౌరవాన్ని కాపాడాలని కోరారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఖాళీలను భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి శివ, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు శేఖర్, నగర కార్యదర్శి శ్రీదేవి, నాయకులు మోహన్, శేఖర్, కృష్ణ, పవన్, చిన్న తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ నాయకులు

హంద్రీనీవా.. నిరాశ నిస్పృహ



నీరులేక అడుగంటిన పందికోన జలాశయం

☛ 30 వేల ఎకరాలకు సాగునీటి కొరత

☛ ఖాళీగా కృష్ణగిరి, పందికోన జలాశయాలు

☛ మందకొడిగా కాల్వ విస్తరణ పనులు

కొన్నేళ్లుగా పత్తికొండ ప్రాంతాన్ని ఆదుకుంటున్న హంద్రీనీవా ఈ ఏడాది నిరాశపరుస్తోంది. ఖరీఫ్ ప్రారంభమై రెండు నెలలు గడిచినా కాల్వలో నీరు పారలేదు.. పొలాలు పచ్చదనం సంతరించుకోలేదు. అడపాదడపా కురుస్తున్న వర్షాలకు వర్షాధార భూముల్లో అరకొరగా విత్తనాలు వేశారు. ఈ పంటలు ఆశా నిరాశల మధ్య ఊగిసలాడుతున్నాయి. కృష్ణగిరి, పందికోన జలాశయాలు ఒట్టికుండల్లా మారిపోయింది. ఆయకట్టు కింద పొలాలు ఇప్పటికీ బీడుగానే ఉన్నాయి. కాల్వకు ఎప్పుడు నీరు వస్తుందోనని కళ్లలో ఒత్తులు వేసుకొని ఎదురు చూస్తున్నారు.

వెల్దుర్తి, కృష్ణగిరి, న్యూస్‌టుడే: నిత్యం కరవుతో సతమతమవుతున్న జిల్లాలోని పత్తికొండ ప్రాంతానికి సాగు, తాగునీరు అందించేందుకు ప్రభుత్వం హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ఏర్పాటు చేసింది. ఆగస్టు రెండు వారం వచ్చినా శ్రీశైలం జలాశయానికి నీరు రాకపోవడంతో కాల్వలకు నీరు విడుదల చేయలేదు. హంద్రీనీవా పథకం కింద నిర్మించిన కృష్ణగిరి, పందికోన జలాశయాలు ఒట్టికుండల్లా మారాయి. జిల్లాలో దాదాపు 30వేల ఎకరాలకు సాగునీరు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారు. జిల్లాలో 80 వేల ఎకరాలకు సాగునీటితోపాటు, 106 చెరువులను నీటితో నింపాలని ఉద్దేశ్యంతో కాల్వ విస్తరణ పనులు చేస్తున్నారు. పనులు మందకొడిగా సాగుతున్నాయి. ఏ సమయంలో నీరు వచ్చినా పనులు నిలిచిపోయే అవకాశం ఉంది. గుత్తేదారులు త్వరితగతంగా పనులు పూర్తిచేస్తే అందరి కల నెరవేరుతుంది.

✦ పథకం పేరు- హంద్రీనీవా సుజల స్రవంతి

✦ ఆయకట్టు లక్ష్యం- 80 వేల ఎకరాలు

✦ ప్రస్తుత ఆయకట్టు విస్తీర్ణం - 30 వేల ఎకరాలు

✦ జలాశయాలు - కృష్ణగిరి, పందికోన

✦ జలాశయాల నీటి సామర్థ్యం- కృష్ణగిరి- 0.116 టీఎంసీ, పందికోన- 0.125 టీఎంసీ

✦ జిల్లాలో కాల్వ పరిధి- మల్యాల నుంచి మద్దికెర సమీపంలోని కాశాపురం

హంద్రీనీవా సుజల స్రవంతి పథకం కింద 80 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వీటి కింద 7 ఎత్తిపోతల పథకాలున్నాయి. కృష్ణగిరి, పందికోన ప్రాంతాల్లో రెండు జలాశయాలున్నాయి. ప్రస్తుతం 30 వేల ఎకరాల మేర సాగునీరు అందుతోంది. ఈ ఏడాది వర్షాభావం వల్ల శ్రీశైలం జలాశయంలోనే నీరు లేక హంద్రీకాల్వకు నీరు వదలలేని పరిస్థితి నెలకొంది. గత ఏడాది ఆగస్టు నాటికి కాల్వకు నీరు వదిలారు. ఈఏడాది కరవు పరిస్థితుల్లో కాల్వకు నీరందక అనేక గ్రామాల్లో పంటల సాగు ప్రశ్నార్థకంగా మారింది.



నీరురాకపోవడంతో ఎండిపోయిన కాల్వ



మందకొడిగా జరుగుతున కాల్వవిస్తరణ పనులు

ప్రశ్నార్థకంగా 30 వేల ఎకరాల్లో సాగు

హంద్రీనీవా నీటితో కృష్ణగిరి, పందికోన జలాశయాలు నింపాల్సి ఉంది. కాల్వకు నీరు రాకపోవడంతో ఈజలాశయాల్లో నీరు అడుగంటిపోయింది. కృష్ణగిరి జలాశయం కింద 5,100 ఎకరాలు, పందికోన జలాశయం కింద 10 వేల ఎకరాలు సాగు చేయాల్సి ఉంది. వీటికితోడు కృష్ణగిరి మండలంలోని పుట్లూరు, కంబాలపాడు, పెనుమాడ, పూర్ణగిరి, చౌడమ్మ చెరువులకు తూముల ద్వారా నీటిని నింపాలి. వీటికింద దాదాపు 2,600 ఎకరాలు ప్రతి ఏడాది సాగుచేసేవారు. కాల్వ పరిసర ప్రాంతాల్లోని రైతులు పైపులైను ఏర్పాటు చేసుకుని పొలాలకు సాగునీరు తోడుకునేవారు. కాల్వకు నీరు రాకపోవడంతో దాదాపు 30 వేల ఎకరాల సాగు ఈఏడాది ప్రశ్నార్థకంగా మారింది.

లక్ష్యం నెరవేరేనా

హంద్రీనీవా నీటితో రాయలసీమ జిల్లాలను సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో ఈ ఏడాది మేలో కాల్వ విస్తరణ పనులు ప్రారంభించారు. కర్నూలు నుంచి కడప వరకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో పనులు చేస్తున్నారు. అనేక కారణాలతో ఈ పనులు మందకొడిగా సాగుతున్నాయి. జిల్లాలో 80 వేల ఎకరాలకు సాగునీరు, 106 చెరువులకు నీరు నింపి సాగు, తాగునీటి సమస్య లేకుండా చేయాలనేదే ఈ పనుల లక్ష్యం

కాల్వ విస్తరణ పనుల వివరాలు

☛ ప్రారంభం - మే, 2017

☛ గడువు- 6 నెలలు

☛ గుత్తేదారు- రుత్విక్‌ప్రాజెక్ట్

☛ కాల్వ విస్తరణ- ప్రస్తుతం ఉన్న 11 మీటర్ల వెడల్పు ఉన్నకాల్వను 19.5 మీటర్లు చేయాలి

☛ నిధులు - రూ.350 కోట్లు

☛ కాల్వనీటి సామర్థ్యం- 109 క్యూసెక్కుల నుంచి 170 క్యూసెక్కులకు పెంచడం

కాల్వకు నీరు వచ్చేలోగా పనులు పూర్తిచేయాల్సి ఉంది. వర్షాలు సకాలంలో కురిసి నీరు వదిలితే విస్తరణ పనులు నిలిచిపోయే అవకాశం ఉంది. పనులు పూర్తికాకముందే నీరు వస్తే ఇప్పటి వరకు చేసిన పనులు వృథా అయ్యే ప్రమాదం లేకపోలేదు. అధికారులు గుత్తేదారులతో వేగవంతంగా పనులు చేయిస్తే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది. రైతులకు ప్రయోజనం కల్గుతుంది.

నీరు లేక సాగు లేక..

– కృష్ణమూర్తి, సాగునీటిసంఘం ఛైర్మెన్, పెనుమాడ



మూడేళ్లుగా కృష్ణగిరి జలాశయానికి నీరు విడుదల చేస్తుండడంతో వీటి కింద పంటసాగుచేశాం. ఈఏడాది ఇప్పటివరకు నీరు రాలేదు జలాశయం పూర్తిగా అడుగంటిపోయింది. చెరువుకు నీరు రాకపోవడంతో పంటసాగుచేయలేకపోయాం. పొలాలను బీడుగా వదిలేశాం.

నీరు వస్తే పనులు నిలిపివేస్తాం

– పాండురంగయ్య, హంద్రీనీవా ఈఈ

నీరు వస్తే విస్తరణ పనులను నిలిపివేస్తాం. సాధ్యమయినంత వేగంగా పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నాం. వర్షాలు లేకపోవడంతో కాల్వకు నీరు అందని పరిస్థితి ఏర్పడింది. నీరు వచ్చే నాటికి పనులు పూర్తిచేయిస్తాం.

22న బ్యాంకు ఉద్యోగుల సమ్మె

కర్నూలు జిల్లా పరిషత్, న్యూస్‌టుడే: బ్యాంకుల ప్రైవేటీకరణ, బ్యాంకుల విలీనం, ఎఫ్ఐఆర్‌డీ బిల్లుకు వ్యతిరేకంగా ఈనెల 22న బ్యాంకు ఉద్యోగులు ఒక్క రోజు సమ్మె చేస్తున్నట్లు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ (యూఎఫ్‌బీయూ) కన్వీనర్ నాగరాజు పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో భారతీయ స్టేట్ బ్యాంక్ వద్ద ఉద్యోగులు నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షల కోట్ల అప్పులను ఎగ్గొట్టే కార్పొరేట్ శక్తులకు అండగా నిలిచేందుకే బ్యాంకుల ప్రైవేటీకరణకు పూనుకుంటున్నారని విమర్శించారు. దీన్ని ఎట్టి పరిస్థితుల్లో జరగనివ్వమన్నారు. రుణాలు ఎగ్గొట్టే వారి పేర్లు బహిర్గతం చేయాలని అలాంటివారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సంస్కరణల పేరుతో బ్యాంకులను తగ్గించడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈనెల 22న జరిగే సమ్మెలో బ్యాంకు ఉద్యోగులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నిరసనలో ఎన్‌సీబీఈ నాయకులు వెంకటేశ్వర్లు, విద్యాసాగర్, ఏఐబీఈఏ నాయకులు రోజారమణి, ఏఐబీఓఏ నాయకులు విజయ్, గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు సురేష్, దస్తగిరిరెడ్డి, వివిధ బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.



భారతీయ స్టేట్‌బ్యాంక్ వద్ద నిరసన తెలుపుతున్న బ్యాంకు ఉద్యోగులు

యూటీఎఫ్ 44 వసంతాల ప్రస్థానం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (యూటీఎఫ్) 44వ ఆవిర్భావ దినోత్సవం గురువారం స్థానిక జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సంఘం జిల్లా అధ్యక్షుడు కె.సురేష్ జెండా ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ఈసందర్భంగా సంఘం ప్రధానకార్యదర్శి డి.రామశేషయ్య మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగం, ఉపాధ్యాయ సమస్యలపై 44 ఏళ్లుగా రాజీలేని పోరాటాలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు జయరాజు, హేమంత్, రఫిక్, మద్దిలేటి, తిమ్మన్న పాల్గొన్నారు.

పురుగు మందు తాగి రైతు మృతి

పోలుకల్లు (సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని పోలుకల్లు గ్రామ రైతు చిన్నబోడెన్న (30) పొలంలో పురుగుమందు తాగి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. అప్పు చేసి ఉల్లి పంటను సాగు చేశాడు. వర్షాభావ పరిస్థితుల కారణంగా సాగు చేసిన పంట ఎదుగుదల లేకపోవడంతో, చేసిన అప్పు ఎలా తీర్చాలో అర్థం కాక బుధవారం సాయంత్రం పురుగుల మందు తాగి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు గురువారం తెలిపారు. సమాచారం అందుకున్న ఎస్సై కె.శ్రీనివాసులు మృతదేహాన్ని సందర్శించారు. కేసు నమోదు చేసి శవపరీక్ష నిమిత్తం కోడుమూరు వైద్యశాలకు తరలించినట్లు ఎస్సై చెప్పారు. ఇంటి పెద్దను కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. మృతుడికి భార్య మద్దమ్మ, ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు ఎస్సై తెలిపారు.

పది మంది వ్యవసాయాధికారుల విద్యార్హత ధ్రువపత్రాల పరిశీలన

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: వ్యవసాయశాఖలో 2000వ సంవత్సరం తర్వాత వ్యవసాయాధికారులుగా ఉద్యోగాల్లో చేరిన ఏఓల విద్యార్హత ధ్రువపత్రాలను పరిశీలించారు. ఇతర రాష్ట్రాల్లో బీఎస్సీ అగ్రికల్చర్ పూర్తి చేసి పట్టాలు పొందిన వ్యవసాయాధికారుల విద్యార్హత ధ్రువపత్రాలు చెల్లవని, గతంలో వ్యవసాయశాఖ తేల్చింది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసర్చ్ (ఐసీఏఆర్) అనుమతి ఉన్న విశ్వవిద్యాలయాల నుంచి బీఎస్సీ అగ్రికల్చర్ పట్టా పొందిన వారే అర్హులని నాన్ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసర్చ్ (నాన్ ఐసీఏఆర్) అనుమతి ఉన్న విశ్వవిద్యాలయాల నుంచి పట్టా పొందిన వారు అనర్హులనే గతంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ అంశంపై నెల 27న వ్యవసాయశాఖ అదనపు కార్యదర్శి త్రిసభ్య కమిటీ వేశారు. ఈ కమిటీ ఆదేశానుసారం జిల్లాలో నాన్ ఐసీఏఆర్ ద్వారా 2000వ సంవత్సరం తర్వాత ఉద్యోగాల్లో చేరిన వ్యవసాయాధికారుల విద్యార్హత ధ్రువపత్రాలను పరిశీలించి కమిషనరేట్‌కు నివేదికలు పంపాలని ఆదేశించారు. ఆమేరకు జిల్లాలో 20 నుంచి 30 మంది వరకు వ్యవసాయాధికారులు ఉండగా గురువారం జేడీఏ కార్యాలయ అధికారులు పది మంది ధ్రువపత్రాలను పరిశీలించి కమిషనరేట్‌కు నివేదికలు పంపారు.

సెప్టెంబరు నుంచి ఐఏఎస్ అధికారుల పల్లె నిద్ర

☛ పీపుల్స్ ట్రస్టు పేరుతో కార్యక్రమం

కర్నూలు సచివాలయం,న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు తీరు, లబ్ధిదారులకు చేరుతున్నాయా లేదా అనే విషయమై క్షేత్రస్థాయిలో పరిశీలనకు ఆయా ప్రధాన శాఖల ఐఏఎస్ అధికారులు పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. పీపుల్స్ ట్రస్టు పేరుతో ఈ కార్యక్రమం కొనసాగనుంది. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వచ్చే నెల నుంచి ఈకార్యక్రమం జిల్లాలో ప్రారంభం కానుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోపాటు ఆయాశాఖల ప్రధాన శాఖాధిపతులు గ్రామాలను సందర్శించి పల్లె నిద్ర చేయనున్నారు. ఆమేరకు గురువారం కలెక్టరు ఎస్.సత్యనారాయణ తన ఛాంబర్‌లో డీఆర్వో గంగాధర్‌గౌడ్, ముఖ్యప్రణాళికశాఖ జేడీ ఆనంద్‌నాయక్, కర్నూలు ఆర్డీఓ హుసేన్‌సాహెబ్, నీటిపారుదల శాఖ ఎస్ఈ చంద్రశేఖర్‌రావు, డ్వామా పీడీ డా.పుల్లారెడ్డి, ఆయాశాఖల అధికారులతో చర్చించారు. ఆయాశాఖల హెచ్ఓడీల పర్యటనపై సమీక్ష జరిగింది.



శ్రీశైల సత్రసంఘాల సమాఖ్య భాగస్వామిగా నిర్వర్తించిన కృష్ణానది పరివాహక ప్రాంత జాతీయ సదస్సు (దాచిన చిత్రం)

సమాఖ్య గమనం..

సేవా సౌరభం!!

■ సామాజిక సేవలో శ్రీశైల సత్ర సంఘాల సమాఖ్య

■ విద్య, క్రీడాకారులకు వెన్నుదన్ను

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైల మహాక్షేత్రం వచ్చే భక్తులకు శ్రీశైల క్షేత్ర సత్రసంఘాల సమాఖ్య తనవంతు సేవలను అందిస్తోంది. దేవస్థానం, విద్యాలయాలకు సైతం సేవలు అందిస్తోంది. సాధారణ రోజుల్లో స్థానిక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వర్తిస్తూ సమాఖ్య ఆదర్శంగా నిలుస్తోంది. శ్రీశైల మహాక్షేత్రంలోని దాదాపు 31 సత్రాలు 1991లో శ్రీశైల సత్ర సంఘాల సంక్షేమ సమాఖ్యను ఏర్పాటు చేసుకున్నాయి. ఈ సమాఖ్య కమిటీ ఏకగ్రీవ తీర్మానాలతో సమస్యల పరిష్కారానికి దోహదపడుతోంది. సత్రాలకు ఎదురవుతున్న ఇబ్బందులు, సమస్యలను దేవస్థానం, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి భక్తులకు సౌకర్యాల కల్పనకు కృషి చేస్తోంది. ఇప్పటికీ దేవస్థానం, ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయం చేసుకొంటూ భక్తులకు సేవలను మెరుగుపరుస్తోంది. - న్యూస్‌టుడే, శ్రీశైలం ఆలయం

సేవా కార్యక్రమాలు ఇలా..

- మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో బైర్లూటి నుంచి శ్రీశైలానికి పాదయాత్రగా వచ్చే భక్తులకు హఠకేశ్వరం వద్ద శ్రీశైల సత్ర సంఘాల సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో ప్రతి ఏటా 10 వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వర్తిస్తున్నారు.
- అన్ని సత్రాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తూ, సత్రాల ఆవరణలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తీర్మానాలు చేస్తూ పర్యావరణం పట్ల చైతన్యవంతం చేస్తోంది.
- స్థానిక తెలుగు విశ్వవిద్యాలయ ప్రాంగణ పీఠంలో 'తెలుగు-చరిత్ర'కు సంబంధించి ఎటువంటి సదస్సులు నిర్వహించినా వెన్నుదన్నుగా ఉంటోంది. సదస్సుకు వచ్చే అతిథులకు ఉచితంగా వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తోంది.
- 2016 ఆగస్టు 4వ తేదీ నుంచి మూడురోజులు శ్రీశైలంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రంలో జరిగిన 'కృష్ణానది పరీవాహక ప్రాంత చరిత్ర' జాతీయ సదస్సును రాష్ట్ర పురావస్తు, ప్రదర్శనల శాఖ విభూతి లింగేశ్వరట్రస్ట్‌తో కలసి శ్రీశైల సత్రసంఘాల సమాఖ్య భాగస్వామిగా నిర్వహించింది. చరిత్రను వివరించేందుకు వచ్చిన చరిత్రకారులకు తోడ్పాటుగా నిలిచింది.
- మండల పరిధిలోని కళాశాలకు అవసరమైన తరగతి గదులు, పుస్తకాలను ఉచితంగా అందిస్తున్నారు.
- దేవస్థానంలో ఉద్యానవనాల నిర్వహణకు కృషి చేస్తున్నారు. ప్రతి సత్రం నుంచి ఒకరిద్దరు సిబ్బంది ఉద్యాన వనాల్లో పని చేయించేవారు.
- తాజాగా జరిగిన ఆర్చరీ క్రీడలకు వచ్చిన క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు, టెక్నీషియన్లకు ఉచితంగా వసతి గదులు కేటాయించారు. అన్నదానం చేశారు.
- విద్యాభ్యున్నతికి సమాఖ్య దోహదపడుతోంది. సున్నిపెంటలోని సరస్వతి శిశుమందిరంలో ముగ్గురు ఉపాధ్యాయులకు ప్రతినెలా వేతనాలు చెల్లిస్తూ సహాయ పడుతున్నారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం

-గ్రంధిశీల సుబ్బారావు, శ్రీశైలం



శ్రీశైల సత్ర సంఘాల సంక్షేమ సమాఖ్య తరచూ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అభినందనీయం. సామాజిక సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరి బాధ్యత. క్రీడాకారులు, విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం భావిభారత పౌరులను తీర్చిదిద్దడమేనని భావిస్తున్నా.

సత్రాల బాధ్యతగా సామాజిక సేవ

-గొల్మారు తాతిరెడ్డి, సత్రసంఘాల సమాఖ్య అధ్యక్షుడు



శ్రీశైలంలోని సత్రాలు భక్తులకు ఒక వైపు సేవాభావంతో పని చేస్తున్నాయి. మరోవైపు సామాజిక బాధ్యతగా మండల పరిధిలో సేవా కార్యక్రమాలను సమాఖ్య తరపున నిర్వర్తిస్తున్నాయి. సహాయం కోరి వచ్చే విద్యార్థులు, క్రీడాకారులు, సదస్సులు నిర్వహణ చేసుకోవడానికి వచ్చే అధ్యాపకులకు ఉచితంగా గదులు, భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేస్తున్నాం. మా వంతు సామాజిక సేవను బాధ్యతగా నిర్వర్తించడానికి కృషి చేస్తున్నాం.






ప్రకృతి వైపరీత్యాలు, వర్షాభావ పరిస్థితుల కారణంగా అన్నదాత సంక్షోభంలో చిక్కుకొంటున్నాడు. వ్యవసాయం రోజు రోజుకూ భారమై అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నాడు. ఆరుగాలం శ్రమించిన పంటను సరైన ధరలకు అమ్ముకోలేని దుస్థితి. రైతు సమస్యలను అధిగమించి విత్తు మొదలు విత్తం దాకా ఉమ్మడిగా సంఘటిత శక్తిగా వారిని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. గ్రామాల్లో ఒకే రకమైన పంట పండించే కొందరు రైతులకు బృందాలుగా చేర్చి వెలుగు ఆధ్వర్యంలో ఉత్పత్తి దారుల సంఘాలుగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తే అన్నదాత శాసించే స్థాయికి చేరుకొంటాడు. విత్తనం నుంచి పంట దిగుబడులు అమ్ముకునే దాకా అన్ని కార్యకలాపాల్లో ఉమ్మడి భాగస్వాములు కానున్నారు. బ్యాంకు రుణాలు, సాంకేతిక పరిజ్ఞానం, అధిక దిగుబడులు సాధించటం, గిట్టుబాటు ధరలు వంటి వాటిలో ఎదురయ్యే సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కర్షకులకు సహకారం అందనుంది. వెలుగు సహకారంతో సంఘాలు ముందుకు అడుగేస్తున్నాయి. ప్రస్తుతం సంఘాల ఏర్పాటు అవగాహనా సదస్సులలో వెలుగు సిబ్బది రైతులు నిమగ్నమయ్యారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రాధాన్యంపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

-న్యూస్‌టుడే, ఆత్మకూరు గ్రామీణం

■ వెలుగు ఆధ్వర్యంలో కార్యకలాపాలు

■ 17 మండలాల్లో 1,803 సంఘాల ఏర్పాటు

ఉత్పత్తి యుక్తి...

రైతు సంఘటిత శక్తి

- జిల్లాలో 17 మండలాల పరిధిలో ఇప్పటివరకు 1,803 సంఘాలు ఏర్పాటయ్యాయి. ఎంపికైన మండలాల్లో కొత్తపల్లి, జూపాడుబంగ్లా, గూడూరు, బేతంచెర్ల, వెల్దుర్తి, క్రిష్ణగిరి, ఆలూరు, ఆస్పరి, కౌతాళం, తుగ్గలి, దేవనకొండ, కొలిమిగుండ్ల, శ్రీశైలం, నందవరం, హోళగుంద, పెద్దకడుమూరు, కోసిగి మండలాలు ఉన్నాయి. ప్రాంతాల వారీగా ఆరురకాల పంట ఉత్పత్తుల కొనుగోలు నిర్వహణ బాధ్యతలు వెలుగు సంస్థ నిర్వహించనుంది.

ఉత్పత్తిదారుల సంఘం ఉద్దేశ్యం: వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొంటూ.. ఉమ్మడిగా ఉత్తమ పద్ధతులను అవలంబిస్తూ.. పంట దిగుబడులను పెంచుకుని ఉత్పత్తుల విలువ పెంచడం ద్వారా ఆదాయ వనరులు పెంచుకోవటం. ఖర్చులు తగ్గించి ఉమ్మడిగా ప్రయోజనాలు పొందటం.

ఆవశ్యకత: చిన్న సన్నకారు రైతులకు, ముఖ్యంగా కౌలు రైతులకు ప్రస్తుతమున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, బ్యాంకు రుణాలు సక్రమంగా అందటం లేదు. ఉత్పత్తిని పెంచి ఆదాయం వృద్ధి చేసేందుకు అవసరమైన విస్తరణ, శిక్షణ, ఇన్‌పుట్ సరఫరా, విలువల పెంపు తదితర సేవలను పట్టించుకోవట్లేదు. సంఘాలు గ్రామాల్లోనే ఏర్పాటైనందున ఉత్పత్తులు, విలువల పెంపు, కార్యక్రమాల అమలు, బేరసారాల శక్తి, పెంపుదల తదితర వాటిలో సభ్యుల సామర్థ్యాలను పెంచేందుకు కృషిచేయటం.

చట్టబద్ధత: రైతు ఉత్పత్తిదారుల సంస్థ రైతు, ఉత్పత్తిదారుల సంఘాలచే ఏర్పడి రిజిష్టరైన చట్టబద్ధమైన సంస్థ. ఆంధ్రప్రదేశ్‌లోని పరస్పర సహాయ సహకార సంఘాల చట్టం 1995 ప్రకారం రిజిష్టరు చేయబడింది. గ్రామాల్లో ఉన్న రైతు సంఘాలు, మండలంలో ఉన్న రైతు ఉత్పత్తిదారుల బృందాలు కలసి రైతు ఉత్పత్తిదారుల సంస్థను ఏర్పాటు చేస్తారు. రైతు ఉత్పత్తి సంఘాలకు ఒక గొడుగులాంటి సంస్థ. సంఘ ఆశయాలను సాధించే విధంగా సంస్థ సహాయ మందించి వాటిని పటిష్ట పర్చటమే రైతు ఉత్పత్తిదారుల సంస్థ విధి.



ఉత్పత్తిదారుల సంఘ సమావేశంలో పాల్గొన్న రైతులు

ప్రణాళిక.... లక్ష్యాలు

- పంటల వారీగా ఆధునిక వ్యవసాయ పద్ధతులు, తెగుళ్ల నివారణ చర్యలు, అవగాహనా కార్యక్రమాలు.
- పెట్టుబడులు తగ్గించి దిగుబడులు పెంచుకోవడం.
- క్రమబద్ధమైన పొదుపు సేకరణ, రైతు బడికి హాజరు.
- వర్మికంపోస్టు యూనిట్ స్థాపన.
- పర్యావరణ హితమైన క్రిమి సంహారక పద్ధతులు
- ఉత్తమ భూ యాజమాన్య పద్ధతుల ఆచరణ.
- ఉపకరణాలు, ఉత్పత్తుల సమష్టి సేకరణ.
- పర్యావరణ హితమైన క్రిమి సంహారక పద్ధతులు ఆచరించడం.

రైతుల భాగస్వామ్యం

- పంట పండించుకొనేందుకు అన్ని కార్యక్రమాల్లో భాగస్వాములను చేయటం.
- విత్తనం తెచ్చుకునే దగ్గర నుంచి పంట ఉత్పత్తులు అమ్ముకునే వరకు ఉమ్మడి భాగస్వామ్యం. ఉత్పత్తులను అమ్ముకోవడంలో ఉన్న సమస్యలను అధిగమించేలా చేయడం.
- మార్కెట్‌లో డిమాండ్‌కు తగినట్లుగా పంటలను గుర్తించటం. ఆ రకమైన పంటలను సాగు చేసేలా రైతులను ప్రోత్సహించటం.
- రసాయన ఎరువుల ఖర్చు తగ్గించడం. ఉమ్మడిగా ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయటం ద్వారా ఖర్చులు తగ్గించుకుని ప్రయోజనం పొందటం.
- పురుగు మందులు, తెగుళ్ల నివారణ చర్యలు, వ్యవసాయ మార్కెటింగ్ వంటి వాటిపై అక్కడ నుంచే మానిటరింగ్ చేయడం.

మండలాల వారీగా కొనుగోలు చేసే పంటలు.. వాటి నిర్వహణ ఇలా..

పంట	మండలం
పత్తి	హోళగుంద, ఆలూరు, గూడూరు, ఆస్పరి, నందవరం, కౌతాళం
వేరుశనగ	కోసిగి, తుగ్గలి, దేవనకొండ
మిరప	పెదకడబూరు
కంది	బేతంచెర్ల, కృష్ణగిరి, వెల్దుర్తి, కొత్తపల్లి
మొక్కజొన్న	జూపాడు బంగ్లా
శనగ	కొలిమిగుండ్ల

తక్కువ వడ్డీకి అప్పులు

- విజయరామరాజు, రైతు



ఉత్పత్తిదారుల సంఘంలో చేరటం వల్ల తక్కువ వడ్డీకి అప్పులు తీసుకోవచ్చు. సంఘానికి గుర్తింపు ఉంటుంది. వ్యక్తిగతంగా తీసుకునే నిర్ణయాలు సమష్టిగా తీసుకోవచ్చు. విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు ఇలా అన్ని బృందంగా కొనుగోలు చేయడం వల్ల రవాణా ఖర్చులు తగ్గుతాయి. పంటను స్థానికంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయించుకని అమ్మవచ్చు. ఈ ఏడాది 3 ఎకరాల్లో మొక్కజొన్న పంట వేశా.

వెలుగు సిబ్బందికి బాధ్యతలు

- నాగన్న, వెలుగు సీసీ



రైతు ఉత్పత్తి సంఘాల ఏర్పాటు బాధ్యతలను వెలుగు సిబ్బందికి అప్పగించారు. కొత్తపల్లి మండలంలో 132 ఉత్పత్తి సంఘాలను గుర్తించి ఇప్పటిదాకా 78 సంఘాలకు బ్యాంకుల్లో ఖాతాలు ప్రారంభించాం. కొత్తపల్లి మండలానికి కంది కొనుగోలు కేంద్రం ఇచ్చారు. ఉత్పత్తి సంఘంలోని రైతులతో నెల నెలా సదస్సులు నిర్వహించటం, వ్యవసాయ రంగంలో వస్తున్న సాంకేతిక పరిజ్ఞానం, పథకాలు, ప్రస్తుత పరిస్థితుల్లో పంటలకు వాడాల్సిన ఎరువులు, తెగుళ్లు, మందుల వాడకం, పంట ఉత్పత్తులు అమ్ముకోవటం, అన్నింటిపైనా పర్యవేక్షణ ఉంటుంది. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడటం, సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించేలా వ్యవసాయాధికారులచే సూచనలు, సలహాలు ఇప్పించటం, యాంత్రీకరణ, రాయితీ విత్తనాలు, పథకాలు అర్హులకు అందేలా చూడటం, రైతు లబ్ధి పొందేలా ప్రోత్సహించడం చేయాల్సి ఉంటుంది.








■ పాఠశాలల్లో అమలవుతున్న సాంకేతిక బోధన

■ దాతల సహకారంతో డీజీ తరగతుల నిర్వహణ

■ కొన్ని ప్రాంతాల్లో పాఠశాల నిధులతో కొనుగోళ్లు


హౌసింగ్ బోర్డు పాఠశాలలో టీవీ, సీడీ ప్లేయర్ ద్వారా విద్యార్థులకు పాఠాలు

విద్యాదాత.. సాంకేతికశోభ

బడి రుణం తీర్చుకోండి.. ఇప్పుడిదో నానుడిగా మారింది. అందుకు తగ్గట్టుగా స్పందనా కానవస్తోంది. గతంలో పాఠశాలలో పేదవిద్యార్థులకు పలక, బలపం, కలం, రాతపుస్తకం వంటివి సమకూర్చేవారు. కాని మారుతున్న కాలానికి అనుగుణంగా ఈ సేవాకార్యక్రమాల్లోనూ పురోగతి కనిపిస్తోంది. ప్రభుత్వం ఇప్పుడు అంతటా డిజిటల్ బోధన అంటూ ఎంపిక చేసిన పాఠశాలలకు ముందుగా ఆ సౌకర్యాలు కల్పిస్తోంది. ఈ నేపథ్యంలో దాతల దృక్పథం ఇందుకు అనుగుణంగా మారింది. సాంకేతిక పరికరాలు సమకూరుస్తున్నారు. అందుకు అవసరమైన నిర్వహణ వ్యయం వారే భరిస్తున్నారు. తద్వారా విద్యార్థులకు సాంకేతిక విద్య అందేలా సాయపడుతున్నారు. జిల్లాలో ఇటీవల కాలంలో పలు పాఠశాలల్లో ఇలా దాతలు సమకూర్చిన పరికరాలతో బోధన సాగిస్తున్నారు. ఈ నేపథ్యం వివరిస్తూ ప్రత్యేక కథనం. -న్యూస్‌టుడే, నందికొట్కూరు

జిల్లాలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు కొన్నింటిలో డిజిటల్ (డీజీ) తరగతుల నిర్వహణకు దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందించారు. సంబంధిత ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది వాటిని సద్వినియోగం చేస్తూ.. విద్యార్థులకు చిత్రాలు చూపుతూ, ఆటలు, పాటల ద్వారా పాఠాలు చెబుతున్నారు. బోధన దృశ్యరూపంలో ఉంటుండడంతో ఆకర్షితులవుతున్న విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా వస్తున్నారు.

జిల్లాలో మొట్టమొదటగా డీజీ తరగతులను నిర్వహించిన ఘనత నందికొట్కూరు నియోజకవర్గంలోని జూపాడుబంగ్లా మండలం పారుమంచాల ప్రాథమిక పాఠశాల దక్కింది. ఇక్కడి నుంచి జిల్లాలోని డోన్, ఆదోని, ఎమ్మిగనూరు, కర్నూలు, నంద్యాల వంటి నియోజకవర్గంలోని వివిధ మండలాల పాఠశాలలకు పాకింది. పారుమంచాల ఉపాధ్యాయులు ఈ విషయంలో చేసిన కృషి ఆదర్శంగా నిలిచింది. పాఠశాల నిర్వహణ అనంతరం ఉపాధ్యాయులంతా ఆ గ్రామంలో పలువురినికి కలసి సాంకేతిక బోధన.. దాని ప్రయోజనాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించేవారు. ఇందుకు అవసరమైన పరికరాలు కొనుగోలు చేసేందుకు వారి సహాయం కోరారు. ఉపాధ్యాయులు చెప్పడంతో గ్రామస్థులు స్పందించారు. అందుకు అవసరమైన మొత్తం వారంతా చందాల రూపంలో వేసుకొని ఇచ్చారు. దీనికి దాతలు కొందరు తోడవడంతో రూ.14 లక్షల మొత్తం వసూలైంది. సేకరించిన నిధులను జూన్ 2017న తంగడంచ సీడ్ ఫారంలో జైన్ ఇరిగేషన్ ప్రారంభోత్సవానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఆ పాఠశాల సిబ్బందికి చెక్కు రూపంలో అందజేయించారు. ఈ సత్కార్యానికి ముఖ్యమంత్రి పొంగిపోయారు. ఇలా గ్రామస్థులే కలసివస్తే.. పాఠశాలలన్నీ ఆదర్శంగా మారుతాయని ఆ సందర్భంగా ఆయన పేర్కొంటూ గ్రామస్థులను అభినందించారు. అంతేనా.. ఆ పాఠశాలను ఓ నమూనాగా చేసుకొని అభివృద్ధి చేసే విషయంలో తన సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఇది జరిగిన తరువాత ఉపాధ్యాయులు అందులో కొంత మొత్తం వెచ్చించి సంబంధిత పరికరాలన్నింటినీ కొనుగోలు చేసి పాఠాలు చెబుతూ పాఠశాలను ఆదర్శంగా నిలిపారు. పాఠశాలకు సరిపడా వసతి లేకపోవడంతో మిగిలిన మొత్తంలో కొంత వెచ్చించి అవసరమైన స్థలం కొనుగోలు చేశారు.



దాతల సహకారంతో కొన్న ప్రాజెక్టర్, ల్యాప్‌ట్యాప్, కీ బోర్డు, మౌజ్

- నందికొట్కూరు పట్టణంలోని సంతపేట పాఠశాలలో దాతల సహకారంతో సుమారు రూ.68 వేల వ్యయంతో ప్రాజెక్టర్, ల్యాప్‌ట్యాప్, బోర్డును కొనుగోలు చేశారు. గత మూడేళ్లుగా పాఠాలు వాటి ద్వారానే బోధిస్తున్నారు.
- మిడుతూరు మండలం వీపనగండ్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు ఓ పొగాకు కంపెనీ డీజీ తరగతుల నిర్వహణకు సంబంధించిన పరికరాలను ఉచితంగా అందజేసింది.
- మిడుతూరు మండలం పీరుసాహెబ్‌పేట గ్రామంలోని పాఠశాలలో గ్రామంలోని దాతల సహకారంతో డీజీ తరగతులను నిర్వహిస్తున్నారు. దాతలు ఇచ్చిన ఆర్థిక సహాయానికి సంబంధించిన వివరాలు ఆ పాఠశాలలో ఓ బోర్డుపై రాయించారు.

మిగిలిన నిధులతో..: పాఠశాలల అభివృద్ధికి వచ్చిన నిధులలో మిగిలిన నిధులను ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు డీజీ తరగతులు నిర్వహించాలన్న ఉద్దేశ్యంతో టీవీలు, సీడీ ప్లేయర్లు కొనుగోలు చేసి సీడీల సహాయంతో తరగతులను నిర్వహిస్తున్నారు. కొన్ని పాఠశాలల్లో ప్రాజెక్టర్‌తో బోధన సాగిస్తున్నారు. నందికొట్కూరు పట్టణంలోని సంతపేట ఉర్దూ, హౌసింగ్‌బోర్డు కాలనీలోని, కోటా ఉన్నత పాఠశాలల్లో టీవీల ద్వారా డీజీ తరగతులు సాగుతున్నాయి. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రాజెక్టర్ ద్వారా తరగతులు నిర్వహిస్తున్నారు. దృశ్యరూపక బోధన విద్యార్థులను ఆకట్టుకొంటోంది. దీంతో వారంతా క్రమం తప్పకుండా పాఠశాలకు వస్తున్నారు. హాజరు శాతం బాగా పెరిగినట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చెబుతున్నారు.

బొమ్మ చూస్తూ.. పాట వింటూ..

-జరీనాబేగం, ప్రధానోపాధ్యాయురాలు



డిజిటల్ తరగతుల నిర్వహణ వల్ల విద్యార్థులు పాఠాలు బాగా గుర్తుంచుకొంటున్నారు. పుస్తక పఠనం కంటే బొమ్మలు చూస్తూ అందులో వచ్చే ఆటలు, పాటలు వారిని ఆకర్షిస్తున్నాయి. దాతల సహకారంతో ఈ పరికరాలన్నీ ఏర్పాటు చేసుకోగలిగాం. ఇలాంటి విద్యా దాతల వల్ల పాఠశాలలు అభివృద్ధిలోకి వస్తున్నాయి. ప్రభుత్వం పాఠశాలలు, గ్రామాలు దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలన్న నినాదానికి మంచి స్పందన కానవస్తోంది. దత్తత తీసుకోకున్నా తమ వంతు సాయంగా పాఠశాలకు ఆర్థిక విరాళాలు ఇచ్చి సాయపడుతున్నారు.





పుష్ప మకరందపు పిచ్చుక

ఈ పిచ్చుక హావభావాలు చూశారా.. పుష్ప మకరందం తాగడం అలవాటుగా మారిందేమో. మారుతీనగర్ కాలనీలో ఉన్న తెల్లజిల్లేడు చెట్టుకు రోజూ వికసించే పుష్పాల మకరందం తాగుతూ ఉంటుందని ఆ కాలనీ వాసులు తెలిపారు. ఆ చిత్రాలే ఇవి. -న్యూస్‌టుడే, నందికొట్కూరు



ఆకుట్టుకునే ఆఫర్!

అమ్మకాలు బాగా జరగడానికి, కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి వ్యాపారులు రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. వస్తువుల ధరల తగ్గింపు, ఒకటి కొంటే ఒకటి ఉచితం.. అంటూ ఆఫర్లు ప్రకటిస్తుంటారు. ప్రస్తుతం కౌతాళం మండలంలోని ఉరుకుంద గ్రామంలోని ప్రముఖ ఈరన్నస్వామి ఆలయం వద్ద జాతర జరుగుతోంది. ఇక్కడ చెవులు కుట్టే ఓ చిరువ్యాపారి చెవి కుట్టుకున్నవారికి 'రింగ్' ఫ్రీ ఇస్తానని, కుట్టేటపుడు నొప్పి అయితే డబ్బు వాపస్ ఇస్తానని కొనుగోలుదారులను ఆకట్టుకుంటున్నారు. - ఈనాడు, కర్నూలు



నీటిలోని ప్రతిమ.. నిండు ఆనందాన్నిచ్చు

నల్లమల అడవి పాదాల చెంత వెలసిన పుణ్యక్షేత్రం మహానంది దక్షిణభారత దేశంలోనే ఎంతో కీర్తి వహించింది. ఇక్కడ నిర్మించిన పవిత్ర రుద్రగుండంలో గల పంచలింగాల మండపం అద్భుత జల సంపదలో ఎంతో సుందరంగా కనిపిస్తుంది. ఇలా చూసిన భక్తుల మదికి నిండు ఆనందాన్ని ఇస్తుంది.

-న్యూస్‌టుడే, మహానంది

ఈ చిత్రంలో కనిపిస్తుంది బేతంచెర్లలోని ప్రాథమికోన్నత మెయిన్ పాఠశాల ఎదుట నిల్వ ఉన్న వర్ష నీరు. ఇక్కడ 550కి పైగానే విద్యార్థులు చదువుతున్నారు. పాఠశాల ఎదుట గుంతలు పడి వర్షం నీరు నిల్వ ఉండి ఇటు ఉపాధ్యాయులకు, అటు విద్యార్థులకు ఇబ్బందిగా మారింది. వర్షం వస్తే చాలు.. అవస్థలు తప్పేట్లు లేవు. విద్యాశాఖ అధికారులు మిన్నకుండిపోయారే గానీ.. తీసుకుంటున్న చర్యలు శూన్యం.



డోన్‌లోని బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో తరగతి గదుల చెంతనే వర్షం నీరు నిల్వ ఉన్న చిత్రమిది. ఇక్కడ 1,200లకు పైగానే విద్యార్థినులు చదువుతున్నారు. చిన్నపాటి వర్షం వస్తే చాలు.. నీరు నిల్వ ఉంటోంది. తరగతి గదిలోకి వెళ్లాలన్నా నీటిలో అడుగు తీసి అడుగు వేసి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో ఉపాధ్యాయినులతో పాటు విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఈ పాఠశాల భవనంపై రూ.లక్షలు వ్యయం చేసి మరమ్మతులు చేపట్టినా ఫలితం శూన్యం. ఈ సారి కూడా మరమ్మతుల కింద నిధులు మంజూరు కావడంతో సంబంధిత గుత్తేదారు కొన్నింటి గదుల ఫ్లోరింగ్‌పై మరమ్మతులు చేపట్టారు. మిగతా గదులపై మరమ్మతులు చేపట్టడం విస్మరించి నేటికీ పట్టించుకోకపోవడం దారుణం. ఈ పాఠశాలను పాలకులు, ఉన్నతాధికారులు సందర్శిస్తున్నా.. పట్టించుకునే వారే కరవయ్యారు.



బనగానపల్లిలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలోని వర్షం నీటి నిల్వ చిత్రమిది. ఇక్కడ 450 మంది విద్యార్థినులు చదువుతున్నారు. పాఠశాల ఎదుటనే నీరు నిల్వ ఉంటుండటం గమనార్హం. విద్యార్థినులు నీటిలో నడుస్తూ తీవ్ర అవస్థలు పడుతుంటే విద్యాశాఖ అధికారులు మాత్రం తీసుకుంటున్న చర్యలు శూన్యం.



జిల్లాలోని పాఠశాలల వివరాలు					
	ప్రాథమిక పాఠశాలలు: 1,914	ప్రాథమికోన్నత పాఠశాలలు: 475	ఉన్నత పాఠశాలలు: 551	కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు: 53	ఎయిడెడ్ పాఠశాలలు: 173
	విద్యార్థుల సంఖ్య: 1,52,492	విద్యార్థుల సంఖ్య: 66,377	విద్యార్థుల సంఖ్య: 1,81,955	విద్యార్థినుల సంఖ్య: 10,450	విద్యార్థుల సంఖ్య: 23,130

కారుతున్న గదులు.. పెచ్చులూడుతున్న పైకప్పులు

● భయంగా భయంగా చదువులు ● ఉదయం ప్రార్థన చేసుకోవడానికీ అవస్థే ● చోద్యం చూస్తున్న జిల్లా విద్యాశాఖాధికారులు

విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం విద్యాలయాలను నిర్మించింది. పాఠశాలల్లో ఏ సమస్య తలెత్తినా వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం.. అని పాలకులు, అధికారులు కేవలం మాటలకే పరిమితమవుతున్నారు. ఆచరణలో మాత్రం విఫలమవుతున్నారు. జిల్లాలో వర్షాలు పడుతున్నాయి. పాఠశాలల దగ్గర వర్షం నీరు నిల్వ ఇబ్బందిగా ఉంటోంది. పిల్లలు ఉదయం వేళల్లో ప్రార్థన చేసుకోవడానికి వీలు లేని పరిస్థితిలో ఉంది. పాఠశాల ప్రాంగణాలు చిన్నపాటి మడుగులను తలపిస్తున్నాయి. కారుతున్న గదులకు మరమ్మతుల కోసం ఎస్ఎస్ఏ, ఆర్ఎంఎస్ఏ తదితర పథకాల కింద రూ. లక్షలు వ్యయం చేస్తున్నా.. ఫలితం లేకుండా పోతోంది. ఈనేపథ్యంలో పాఠశాల ప్రాంగణాలు, గదుల దుస్థితిపై 'న్యూస్‌టుడే' పరిశీలన కథనం

-న్యూస్‌టుడే, డోన్ పట్టణం

జిల్లాలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు సంబంధించి చాలా పాఠశాలలు వర్షాలకు కారుతూ పెచ్చులుడిపోతున్నాయి. తరగతి గదుల్లో పిల్లలు ఉన్న సమయంలో గదుల పైకప్పు పెచ్చులు పడుతూ విద్యార్థులకు గాయాలవుతున్నాయి. ఏటా పాఠశాలలకు మరమ్మతుల కింద రూ.లక్షల వ్యయం చేసినా ఫలితం లేదు. చిన్న వర్షాలకే గదులు కారుతున్నాయి. ఒక పక్క చదువులు.. మరో పక్క గది పైకప్పు నుంచి నీటి చుక్కలు కారుతూ గది ప్రాంగణమంతా తడిసిపోతుంటే విద్యార్థులు పడుతున్న ససమస్యలు చెప్పనలవి కాదు.



కర్నూలు మండలం నిడ్జూరులో పెచ్చులూడిన గదిని చూపిస్తున్న ప్రధానోపాధ్యాయుడు

నీటి నిల్వతో రోగాల భయం

పాఠశాలల ప్రాంగణాల్లో, తరగతి గదుల ఎదుట వర్షం నీరు నిల్వ ఉండటంతో ఆప్రాంతాల్లో చిన్న నీటి కుంటల్లా తలపిస్తున్నాయి. జిల్లాలోని 50 శాతం పైగానే పాఠశాలల్లోని ప్రాంగణాల్లో, తరగతి భవనాల ఎదుట వర్షం నీరు నిలుస్తుండటం గమనార్హం.

దాతలు ముందుకు రావాలి

మనం చదువుకున్న బడిని మనం అభివృద్ధి చేసుకోవాలి. ఇది అందరి బాధ్యత.. కర్తవ్యం. ఎవరో వస్తారు.. ఏదో చేస్తారు అనుకోకుండా.. పూర్వ విద్యార్థులు , దాతలు ముందుకు వచ్చి పాఠశాలల్లో నెలకొన్న చిన్న పాటి సమస్యలను పరిష్కరించినట్లయితే ప్రస్తుతం చదువుకుంటున్న విద్యార్థులతో పాటు భవిష్యత్తు తరాలకు మేలు చేసినవారవుతాం.

జిల్లాలోని పలుల పాఠశాలల్లోని సమస్యలు

★ బనగానపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 450 మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారు. పాఠశాల ప్రాంగణంలో వర్షం నీరు నిల్వ ఉంటోంది.. ★ డోన్ పట్టణానికి 4కి.మీ. దూరంలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయంలోని మైదానంలో వర్షం నీరు నిలుస్తోంది. ప్రార్థన చేసుకోవడానికి కూడా వీలు లేని పరిస్థితి నెలకొంది. ఇక్కడ 500 దాకా విద్యార్థినులు చదువుతున్నారు. ★ నంద్యాలలోని నందమూరి నగర్‌లోని ప్రాథమికోన్నత పాఠశాల ప్రాంగణంలో తరగతి గదుల ఎదుటనే నీరు నిల్వ ఉండి అపరిశుభ్రంగా కన్పిస్తోంది. ★ నంద్యాలలోని బొమ్మల సత్రం పురపాలక ప్రాథమిక పాఠశాల, సాయిబాబా నగర్‌లోని పురపాలక ప్రాథమిక పాఠశాలల్లోనూ అదే పరిస్థితి. ★ ఆదోని, ఎమ్మిగనూరు, కర్నూలు, పత్తికొండ, ఆలూరు, మంత్రాలయం, మహానంది, జూపాడుబంగ్లా, ఆళ్లగడ్డ, ఆత్మకూరు, శ్రీశైలం, వెల్దుర్తి, మద్దికెర, తుగ్గలి, ప్యాపిలి, తదితర మండలాల్లోని చాలా పాఠశాలల్లోనూ భవనాల ఎదుట, వాటి ప్రాంగణాల్లో గుంతలు పడి వర్షం నీరు నిలుస్తోంది.

గదిలో కూర్చోవడానికి ఇబ్బందిగా ఉంది



- వైష్ణవి, కీర్తి

డోన్ బాలికల ఉన్నత పాఠశాలలో పదోతరగతి అభ్యసిస్తున్నాం. చిన్నపాటి వర్షం కురిసినా గది మొత్తం కారుతుంది. నేలపై చిత్తడి ఉండటంతో కూర్చోవడానికి ఇబ్బందిగా మారుతోంది. బల్లలు లేక నేలపై పట్టలు వేసుకుని కూర్చొని అభ్యసించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మా పాఠశాలలో నాలుగైదు గదుల దాకా వర్షానికి కారుతున్నాయి. బయటి పక్క కిటికీ షెషెండ్లు శిథిలమయి కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్నాయి. అయినా మరమ్మతులు చేపట్టడం లేదు. దీంతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వస్తోంది.

ప్రార్థనా స్థలంలో వర్షం నీరు



- మధుసూధన్, హరిబాబు

డోన్‌లోని ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాం. మా పాఠశాలకు వెళ్లే దారిలో, పాఠశాల ప్రాంగణంలోని ప్రార్థనా స్థలంలో వర్షం నీరు నిల్వ ఉంటోంది. ప్రార్థన చేసుకోవడానికి వీలు లేకుండా పోతోంది. అధికారులు స్పందించి ప్రార్థనా స్థలంలో, రహదారికి సంబంధించి నీరు నిల్వ లేకుండా అభివృద్ధి చేస్తే బాగుంటుంది.

రహదారి చాలా అధ్వానంగా ఉంది



- మనోహర్‌రెడ్డి, ఉపాధ్యాయుడు, ఆదర్శ పాఠశాల, డోన్

మా పాఠశాలకు వెళ్లడానికి రహదారి చాలా అధ్వానంగా ఉంది. పాఠశాల దగ్గరే రహదారిపై వర్షం నిలుస్తోంది. దీంతో ఆప్రాంతమంతా బురదమయంగా మారుతోంది. వర్షాకాలం వస్తే చాలు ఇదే పరిస్థితి. ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు అవస్థలు పడాల్సి వస్తోంది. వాహనాలపై వెళ్లాలంటే ఎక్కడ కిందపడిపోతామోనని భయంగా ఉంది.

విద్యాధికారులు పట్టించుకోవడం లేదు



- బి.మాణిక్యంశెట్టి, యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షుడు

పాఠశాలల ప్రాంగణాల్లో ఎత్తు, తగ్గులు ఉండటంతో వర్షం నీరు నిల్వ ఉంటోంది. తద్వారా ఆ నీరు భూగర్భంలోకి ఇంకిపోకుండా అలాగే నిల్వ ఉంటే దోమలు వ్యాప్తి చెందడంతో పాటు పందులు స్వైరవిహారం అధికమై విద్యార్థులు అనారోగ్యాలకు గురయ్యే పరిస్థితి. జిల్లాలో 70శాతం పాఠశాలల్లో ఇదే పరిస్థితి ఉంది.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తి స్థాయి నీటిమట్టం: 1633 (133టి.ఎం.సి)లు
వాస్తవ సామర్థ్యం 100.885 టీఎంసీలు

తేదీ 10.8.2017 (ఉదయం 8గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1615.64	1615.50
ఇన్‌ఫ్లో (క్యూసెకుల్లో)	13,319	41604
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	నిల్	7368
నీటి నిల్వ (టి.ఎం.సి)	47.232	46.960

శ్రీశైలంలో నీటిమట్టం 778.10 అడుగులు

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: శ్రీశైలం జలాశయంలో గురువారం నీటిమట్టం 778.10 అడుగుల వద్ద నీటి నిల్వ సామర్థ్యం 19.6518 టీయంసీలుగా ఉంది. 24 గంటల వ్యవధిలో జలాశయంలో 30 కూసెక్కులల నీరు ఆవిరైంది. ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి ఇంకా నీటి ప్రవాహం ఏర్పడలేదు. వర్షపాతం 10 మి.మీ.లుగా నమోదైంది. స్థానికంగా ఉష్ణోగ్రతలు గరిష్ఠంగా 30, కనిష్ఠంగా 23 డిగ్రీలుగా నమోదయ్యాయి.

హెచ్‌ఎన్‌ఎస్‌కు నీటి విడుదల

ముచ్చుమర్రి (పగిడ్యాల), న్యూస్‌టుడే: మండలంలోని ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి హంద్రీనీవా సుజల స్రవంతి పథకానికి గురువారం నీటి విడుదల ప్రారంభమైంది. ట్రయల్‌రన్‌గా చేసిన ఈ ప్రక్రియ విజయవంతమైంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పనులు వేగవంతం చేసి నీటి విడుదలకు సిద్ధమవుతున్నామని కంపెనీ ప్రతినిధి రాముడు తెలిపారు. ఈఈ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర నీరుపారుదల శాఖ మంత్రి దేవినేని ఉమా ఆదేశాల మేరకు మల్యాల హెచ్‌ఎన్‌ఎస్‌కు నీటి సరఫరా చేయడానికి మోటార్లు సిద్ధం చేశామని వివరించారు. కృష్ణానదిలోకి నీరు వచ్చిన వెంటనే కేసీ కాలువకు రెండు మోటార్లు, హెచ్‌ఎన్ఎస్ కాలువకు రెండు మోటార్ల ద్వారా నీటిని పంపింగ్ చేసేందుకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.



ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి హెచ్‌ఎన్‌ఎస్ కాలువలోకి పారుతున్న నీరు

నేడు శ్రీశైలంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో మూడో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈవో భరత్‌గుప్తా తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ వ్రతాల్లో దాదాపు 600 మంది చెంచుభక్తులు, 200 మంది సాధారణ భక్తులకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు.

వ్రతాలకు కావాల్సిన పూజాసామగ్రిని దేవస్థానమే సమకూరుస్తుందన్నారు. ముత్తైదువులకు వేర్వేరుగా కలశాలను ఏర్పాటు చేయించి శాస్త్రోక్తంగా వ్రతాలు జరిపిస్తామని చెప్పారు. వ్రతం చేసుకునే వారికి కానుకగా శేషవస్త్రం, శ్రీశైలప్రభ, కైలాస కంకణాలు అందజేయడంతో పాటు ప్రత్యేక దర్శనం, అన్నపూర్ణభవన్‌లో భోజన సదుపాయాన్ని కల్పిస్తామని ఈవో తెలిపారు.

పారదర్శకంగా నంద్యాల ఉప ఎన్నిక పోలింగ్

☛ ఈవీఎంలతోపాటు వీవీ ప్యాట్స్ వినియోగం



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికల పోలింగ్ పారదర్శకంగా నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం వీవీ ప్యాట్స్ (ఓటర్ వెరిఫికేషన్ పేపర్ ఆడిట్ ట్రైల్)లను ప్రవేశపెడుతోందని జిల్లా ఎన్నికల అధికారి ఎస్.సత్యనారాయణ అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ సమావేశమందిరంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి ర్యాండమైజేషన్‌పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు మూకాంబికేయన్, ఎస్పీ గోపీనాథ్‌జెట్టి, నంద్యాల ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్, డీఆర్వో గంగాధర్‌గౌడ్, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఉప ఎన్నికల పోలింగ్‌లో ప్రప్రథమంగా ఈవీఎంలతోపాటు వీవీప్యాట్స్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాజకీయపార్టీలు ఈ కొత్త విధానంపై అవగాహన కలిగిఉండాలన్నారు. అభ్యర్థికి ఓటు వేయాల్సిన మీట నొక్కితే అందుకు సంబంధించిన చిహ్నం బాక్స్‌లో పడిపోతుందన్నారు. ఒకవేళ ఓటరు అవగాహన రాహిత్యంతో ఒకదానికి బదులు మరొక మీట నొక్కితే సంబంధిత ఓటరు నుంచి ఫారం-17లో ఫిర్యాదు తీసుకొని పరిశీలించి ఓటింగ్ చేసుకునే అవకాశం కల్పిస్తామన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం మొదట వేసింది సరైదే అన్నట్లు నిర్ధారణ అయితే సంబంధిత ఓటరుపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. రెండో విడత ఈవీఎంల ర్యాండమైజేషన్ ఈనెల 12వ తేదీ నంద్యాలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, సంబంధిత గుర్తులతో సహ అవగాహన కల్పిస్తామన్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసి ప్రజలకు ఓటు వేసే విధానంపై అవగాహన కల్పిస్తామన్నారు. గ్రామాల్లో నిరక్షరాస్యులైన ఓటర్లు అవగాహన రాహిత్యం వల్ల ఒకరికి వేసే ఓటు మరొకరికి వేయకుండా చైతన్యపరచాలని వైకాపా నాయకులు తోట వెంకటకృష్ణారెడ్డి సమావేశం దృష్టికి తెచ్చారు. ఈవీఎంలతోపాటు వీవీప్యాట్స్ వినియోగించి ఓటేసే విధానంపై ఎన్ఐసీ అదనపు డీఐఓ రాజశేఖర్ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా క్లుప్తంగా వివరించారు. ఈసమావేశంలో తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నాగేశ్వరరావుయాదవ్, సీపీఎం షడ్రక్, బీఎస్పీ, సమాజ్‌వాదీ పార్టీ తదితరులు పాల్గొన్నారు.


పాల్గొన్న రాజకీయపార్టీల ప్రతినిధులు

ప్రతి పైసా ఖర్చు నమోదు కావాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: రాజకీయ పార్టీలు చూపించే ఖర్చు అధికారులు చూపించే ఖర్చు రెండూ సరిపోవాలని రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేశ్ పేర్కొన్నారు. పార్టీ కార్యాలయాలు ప్రారంభించేటప్పుడు కచ్చితంగా అనుమతి తీసుకోవాలని ఆయన ఆదేశించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో గురువారం రాత్రి రాజకీయ పార్టీ నాయకులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులతో రిటర్నింగ్ అధికారి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఫ్లైయింగ్ స్క్వాడ్ పార్టీలు చేసే పనుల మీద నిఘా ఉంచుతామన్నారు. ఎన్నికల కమిషన్ పర్యవేక్షకుడు హిమాంగ్షు జ్యోతి చౌదరి మాట్లాడుతూ.. అధికారులు సూచించిన ఖర్చులు దాటకూడదన్నారు. ఎన్నికల వ్యయ పరిశీలకుడు మూకాంబికేయన్ అయ్యార్ మాట్లాడుతూ.. అభ్యర్థులు తాము నిర్వహించే సభలు, సమావేశాలు, వాహనాల వినియోగం చేసేటప్పుడు అధికారుల అనుమతి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

జగన్‌కు ఓటమి భయం పట్టుకుంది

- మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి


మాట్లాడుతున్న మంత్రి చంద్రమోహన్‌రెడ్డి, పక్కన మంత్రి అఖిలప్రియ

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికల్లో ఓడిపోతామన్న భయం పట్టుకోవడంతో ప్రతిపక్ష నేత జగన్ నోటికి ఏదొస్తే అది మాట్లాడుతున్నారని వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక తెదేపా కార్యాలయంలో రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియతో కలసి విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉప ఎన్నికల్లో వైకాపా పోటీ పెట్టకుంటే నంద్యాలకు మంత్రులు వచ్చేవారా, ఇన్ని అభివృద్ధి పనులు జరిగేవా అని జగన్ అడుగుతున్నారు, నేను ఆయన్ని ఒకటే అడుగుతున్నా.. మీ అభ్యర్థి శిల్పా ఎమ్మెల్యేగా, మంత్రిగా పదేళ్లు పని చేసి నంద్యాలలో అభివృద్ధి చేసి ఉంటే ప్రస్తుతం మేం పనులు చేయాల్సిన అవసరం ఉండేది కాదని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో నివాసం ఉండలేని మీరు, ఉప ఎన్నికలు లేకుంటే తెలంగాణాలోని లోటస్ పాండు నుంచి బయటకు వచ్చేవారా, వీధి వీధి తిరిగేవారా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అబద్ధాలు చెప్పారంటున్నారు, మీ మాదిరిగా 12 కేసులు, 12 ఛార్జిషీట్‌ల్లో బోనెక్కి భగవద్గీతపై ప్రమాణం చేసి అబద్ధాలు చెప్పిన ఓ పార్టీ అధ్యక్షుడు దేశంలో ఎవరూ లేరన్నారు. చంద్రబాబు నాయుడు ఒక్క వాగ్దానం కూడా నెరవేర్చలేదని జగన్ చెప్పారని, ప్రపంచంలో అతి పెద్ద వెయ్యి మెగావాట్ల సోలార్ ప్రాజెక్టు పూర్తయిందన్నారు. జిల్లాలో విమానాశ్రయ పనులు నడుస్తున్నాయని, త్వరలో ప్రారంభమవుతుందని, ఉర్దూ యూనివర్సిటీ మంజూరైందని, ట్రిపుల్ ఐటీ నిర్మాణం కూడా మొదలయ్యాయన్నారు. తర్వాత మంత్రి అఖిలప్రియ మాట్లాడుతూ.. తెదేపా ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి మాట్లాడకుండా, ప్రభుత్వం నుంచి ఎక్కడైనా లోపం జరుగుతుందా అని ఎత్తిచూపించేలా మాట్లాడాలి కానీ వ్యక్తిగత విమర్శలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి వైకాపా నేతలు చూస్తుంటడం బాధాకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మారెప్ప, కేఈ ప్రతాప్, జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జగన్ వ్యాఖ్యలపై మంత్రి అఖిలప్రియ ఆగ్రహం

నంద్యాల గ్రామీణం: గోస్పాడు మండలంలోని దీబగుంట్లలో గురువారం ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన రోడ్ షోలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఉరి తీయాలని అనడంపై రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని 9వ వార్డులో ఆమె తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, కార్యకర్తలతో కలసి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. జగన్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ జగన్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

డబ్బుకు ఓటడిగితే లౌక్యంగా సమాధానమివ్వండి: జగన్


రోడ్డుషోలో మాట్లాడుతున్న జగన్

కర్నూలు, నంద్యాల గ్రామీణం: నంద్యాల ఉప ఎన్నికలు ఎమ్మెల్యేను గెలిపించుకోవడం కోసం జరుగుతున్నవి కాదని, చంద్రబాబు మూడున్నరేళ్ల పాలనపై జరుగుతున్న సంగ్రామమని, తనను చూసి ఓటు వేయాలని వైకాపా అధినేత జగన్మోహన్‌రెడ్డి కోరారు. ఆయన రెండోరోజు రోడ్‌షోలో భాగంగా గురువారం చాబోలు, టెక్కే, సాంబవరం, దీబగుంట, కానాలపల్లె, నాగులవరం, నెహ్రూనగర్, సత్యనారాయణపురం, జిల్లెల్ల, అయ్యలూరుమెట్ట గ్రామాల్లో పర్యటించారు. జగన్ మాట్లాడుతూ పేదలకు న్యాయం జరిగేలా ప్లీనరీలో నవరత్నాలు ప్రవేశపెట్టానని, నాన్న లాగే నేను గొప్పపరిపాలన చేస్తానని ప్రజల్లో ఉన్న నమ్మకమే తన ఆస్తి అని పేర్కొన్నారు. రూ.5 వేలు ఇచ్చి ఓటు అడిగితే మనసులో దేవుడిని తలచుకుని ధర్మం వైపు ఉంటామని లౌక్యంగా సమాధానం చెప్పి ఓటు మాత్రం వైకాపాకు వేయాలని కోరారు. అక్కాచెల్లెళ్లను వంచిస్తున్నారని ఎద్దేవా చేశారు. నిరుద్యోగభృతి కింద అధికారంలో ఉన్న ఈ 38 నెలల్లో నెలకు రూ.2 వేలు చొప్పున రూ.76 వేలు పిల్లలకు బాకీ ఉన్నారన్నారు. ఉప ఎన్నికలొచ్చే సరికి చంద్రబాబుకు కుట్టుమిషన్లు, ట్రాక్టర్లు గుర్తుకొచ్చాయా అని ప్రశ్నించారు. చంద్రబాబు అధికారం..డబ్బు.. అధికారులపై ఆధార పడుతున్నారన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చనిపోతూ మీ అందరిని పెద్ద కుటుంబంలా ఇచ్చారన్నారు. ఉప ఎన్నికల మహాసంగ్రామంలో వైకాపా అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఉపాధ్యక్షుడు పీపీ నాగిరెడ్డి, వైకాపా కేంద్ర కమిటీ సభ్యుడు రాజగోపాల్‌రెడ్డి, డాక్టర్ రాకేష్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీమ ద్రోహులుగా మారిన దుష్టత్రయ పార్టీ కూటమి

నంద్యాల, న్యూస్‌టుడే: ఎన్నో కమిషన్లు రాయలసీమను అత్యంత వెనుకబడిన ప్రాంతాలుగా గుర్తిస్తే, సీమ గడ్డపై పుట్టిన అధికార, ప్రతిపక్ష నేతలు అండకాస్తున్న దుష్టత్రయ పార్టీల కూటమి సీమకు ద్రోహం చేస్తుందని పీసీసీ ఉపాధ్యక్షుడు డా.ఎన్.తులసిరెడ్డి పేర్కొన్నారు. నంద్యాలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో గురువారం పార్టీ నాయకులతో కలసి ఆయన మాట్లాడుతూ.. విభజన చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి రాయలసీమ, ఉత్తరాంధ్రలోని ఏడు జిల్లాలకు రూ.3500 కోట్ల చొప్పున ఇప్పటి వరకు రూ.24,350 కోట్లు అభివృద్ధి నిధులుగా రావాల్సి ఉండగా ఇప్పటికీ నాలుగు బడ్జెట్లు ముగిసినా, కేవలం ఒక్కో జిల్లాకు రూ.150 కోట్ల చొప్పున రూ.1050 కోట్లు మాత్రమే వచ్చాయని, మిగిలిన నిధులపై చంద్రబాబు, జగన్‌లు ఏ రోజూ నోరు విప్పలేదన్నారు. బుందేల్‌ఖండ్, కోరాపుట్, బోయంగిర్, కలహండి తరహాలో కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాల్సి ఉన్నా పట్టించుకోలేదన్నారు. యూపీఏ హయాంలో వెనుకబడిన ప్రాంతాలకు నిధులిచ్చే బ్యాక్‌వర్డ్ రీజియన్ గ్రాంట్ ఫండ్ (బీఆర్‌జీఎఫ్)ను ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిలిపివేసిందని తెలిపారు. విభజన చట్టం ప్రకారం కడప జిల్లాకు సమీకృత ఉక్కు కర్మాగారాన్ని ప్రకటించినా మూడేళ్లు దాటినా అతీగతి లేదన్నారు. సాగునీటి ప్రాజెక్టులు ఎన్టీఆర్ హయాంలో రూపకల్పన జరిగినా కాంగ్రెస్ హయాంలో 85 శాతం పూర్తయిన ప్రాజెక్టులను తెదేపా ఇంతవరకు పూర్తి చేయలేదని విమర్శించారు. శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం రాజధాని రాయలసీమకు రావాల్సి ఉండగా ఇద్దరు నేతలు అసెంబ్లీ బయట, లోపల పెదవి విప్పలేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఇవన్నీ సాధ్యమని అందువల్ల తెదేపా, వైకాపాలను ఈ ఎన్నికల్లో ఓడించాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు జంగా గౌతమ్, జె.ప్రభాకర్, కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు, జాతీయ ఎస్సీ కమిషన్ మాజీ సభ్యురాలు కమలమ్మ, కాంగ్రెస్ బీసీ మహిళా నాయకురాలు గోగుల సుగుణమ్మ, కడప లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు దామోదర్, కడప కాంగ్రెస్ ఐటీ విభాగం అధ్యక్షుడు ధ్రువకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి

సిద్ధేశ్వరం అలుగు నిర్మాణానికి రాజకీయ పార్టీలను ప్రశ్నించాలి

నంద్యాల, న్యూస్‌టుడే: ఓట్ల కోసమొచ్చే రాజకీయ పార్టీల నాయకులను సిద్ధేశ్వరం అలుగు నిర్మాణంపై ప్రశ్నించాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథ రామిరెడ్డి, కన్వీనర్ వైఎన్ రెడ్డి పేర్కొన్నారు. రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో నంద్యాల ఆర్టీసీ బస్టాండులో గురువారం వీధి మూల ప్రదర్శన నిర్వహించారు. బస్టాండులో ఉన్న ప్రయాణికులకు రాయలసీమ ప్రాజెక్టుల గురించి వివరించారు. కేసీ కెనాల్, శ్రీశైలం జలాశయం, సిద్ధేశ్వరం జలాశయం, సుంకేసుల ఆనకట్ట, పోతిరెడ్డిపాడు తదితర ప్రాజెక్టులకొచ్చే నీరు, నీటి పంపిణీలో జరుగుతున్న అన్యాయం తదితర అంశాలపై పాలకులు నిర్లక్ష్యంగా ఉన్నారని తెలిపారు. బొమ్మలతో సహా నీరొచ్చే విధానాన్ని వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఇంజినీర్ సుబ్బయ్య, నాయకులు పట్నం రాముడు, తిరుపాల్‌యాదవ్, భాస్కర్‌రెడ్డి, వై.రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.


ఆర్టీసీ బస్టాండులో సీమ ప్రాజెక్టులపై వివరిస్తున్న బొజ్జా దశరథ రామిరెడ్డి

జనరల్ స్టడీస్

భారతదేశ చరిత్ర

సాంఘిక, మత సంస్కరణలు ఉద్యమాలు



★ స్వామి వివేకానందుడు 'అన్ని జాతుల్లో ఉన్న పేదలే నేను విశ్వసించే ఏకైక దైవం' అని పేర్కొన్నారు.

★ 1893 లో అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన కార్యక్రమంలో స్వామి వివేకానంద హిందూ మత గొప్పతనం గురించి ప్రసంగించారు.

ప్రతిభ

'సతి' విధానాన్ని రద్దు చేసింది ఎవరు..?



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

1. 1828 లో బ్రహ్మసమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) దయానంద సరస్వతి
2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్
4) రాజా రామమోహన్‌రాయ్

2. బ్రహ్మ సమాజానికి కార్యదర్శిగా పని చేసిన వ్యక్తి ఎవరు?
1) కేశవ చంద్రసేన్ 2) రామచంద్ర విద్యావాగీష్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) తారాచంద్

3. రాజా రామమోహన్‌రాయ్ కృషి ఫలితంగా 1829 లో సతి విధానాన్ని రద్దు చేసింది ఎవరు?
1) విలియం జోన్స్ 2) విలియం స్లీమెన్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ డల్హౌసీ

4. రాయ్ జీవిత కథను రాసింది ఎవరు?
1) సోఫియా డాబ్సన్ కొలెట్ 2) విలియం డిగ్బీ
3) హెన్రీ డెరోజియో 4) తారాచంద్

5. బ్రహ్మధర్మం అనే గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) ద్వారకనాథ్ ఠాగూర్
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

6. 1872 లో స్వదేశస్థుల వివాహ చట్టం రావడానికి కృషి చేసిన భారతీయుడు ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) కేశవ చంద్రసేన్
3) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
4) రామచంద్ర విద్యావాగీష్

7. భారతదేశంలో తొలి కార్మిక పత్రిక 'శ్రమజీవి'ని ఎవరు స్థాపించారు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) ఆత్మారాం పాండురంగ
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

8. ఈశ్వరచంద్ర విద్యాసాగర్ కృషి ఫలితంగా చేసిన చట్టం?
1) సతి రద్దు చట్టం
2) బాల్య వివాహాల నిషేధ చట్టం
3) నరబలి రద్దు చట్టం
4) వితంతు పునర్వివాహ చట్టం

9. భారతదేశంలో తొలి వితంతు పునర్వివాహం 1856 లో ఏ నగరంలో జరిగింది?
1) రాజమండ్రి 2) కాకినాడ 3) కలకత్తా 4) బొంబాయి

10. దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించింది ఎవరు?
1) ఆత్మారాం పాండురంగ 2) ఎం.జి. రనడే
3) ఆర్.జి. భండార్కర్ 4) పండిత రమాబాయి

11. 1873 లో సాధారణ ధర్మసభను స్థాపించింది ఎవరు?
1) ఆనందమోహన్ బోస్ 2) కేశవ చంద్రసేన్
3) బాబూ శశిపాద బెనర్జీ 4) శివనాథశాస్త్రి

12. సులభ్ సమాచార్ పత్రికను నడిపింది ఎవరు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

13. వితంతు వివేకం, బెంగాల్ చరిత్ర లాంటి గ్రంథాలను రచించింది ఎవరు?
1) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
2) రాజా రామమోహన్‌రాయ్
3) కేశవ చంద్రసేన్ 4) శశిపాద బెనర్జీ

14. దేవదాసీ వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసింది ఎవరు?
1) కేశవ చంద్రసేన్
2) రఘుపతి వెంకటరత్నం నాయుడు
3) కందుకూరి వీరేశలింగం 4) సత్యమూర్తి

15. బొంబాయిలో 'శారదాసదన్'ను స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే
2) పండిత రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) ఉన్నవ లక్ష్మీబాయమ్మ

16. 'లోకహితవాది'గా పేరొందిన వ్యక్తి ఎవరు?
1) రఘుపతి వెంకటరత్నం 2) రఘుపతి వెంకయ్య
3) కందుకూరి వీరేశలింగం
4) గోపాల్ హరిదేశ్‌ముఖ్

17. కిందివారిలో విభిన్నమైన వారిని గుర్తించండి.
1) డి.కె. కార్వే 2) ఆత్మారాం పాండురంగ
3) ఎం.జి. రనడే 4) ఆర్.జి. భండార్కర్

18. 'వేదాలకు మరలండి' అనే నినాదాన్ని ఇచ్చినవారు?
1) స్వామి వివేకానంద 2) స్వామి విరజానంద
3) స్వామి దయానంద 4) రాజా రామమోహన్‌రాయ్

19. దయానంద సరస్వతికి సంబంధించి సరికానిది ఏది?
1) సత్యార్థ ప్రకాశిక గ్రంథాన్ని రచించారు
2) సాంఘిక శుద్ధి ఉద్యమాన్ని నడిపారు
3) బోధనలు హిందీలో, రచనలు సంస్కృతంలో సాగాయి
4) అన్నీ సరైనవే

20. ఆర్య సమాజ గురుకులశాఖ ప్రధాన కేంద్రం ఏది?
1) కేదార్‌నాథ్ 2) హరిద్వార్
3) లాహోర్ 4) గంగోత్రి

21. దయానందుడి అనంతరం ఆర్య సమాజాన్ని నడిపించి, నాయకత్వం వహించింది ఎవరు?
1) లాలా లజపతిరాయ్ 2) లాలా హంసరాజ్
3) స్వామి విరజానంద 4) స్వామి శ్రద్ధానంద

22. 'పురోహితులు మహా అపవిత్రులు, పండితులు పురోహితుల కన్నా భ్రష్టులు, అజ్ఞానులు' అన్నదెవరు?
1) స్వామి శ్రద్ధానంద 2) లాలా లజపతిరాయ్
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎం.జి. రనడే

23. దయానంద్ ఆంగ్లో వైదిక కళాశాలను ఎక్కడ స్థాపించారు?
1) హరిద్వార్ 2) లాహోర్
3) పెషావర్ 4) అడయార్

24. 'నదులన్నీ సముద్రంలో కలిసినట్లే, మతాలన్నీ భగవంతుడిలో విలీనమవుతాయి' అన్నదెవరు?
1) స్వామి దయానంద 2) స్వామి వివేకానంద
3) రామకృష్ణ పరమహంస 4) అనిబిసెంట్

25. 'ప్రబుద్ధ భారత్' అనే ఆంగ్ల పత్రికను నిర్వహించింది ఎవరు?
1) స్వామి వివేకానంద 2) రామకృష్ణ పరమహంస
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కేశవ చంద్రసేన్

26. 1878 లో సాధారణ బ్రహ్మ సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) శివనాథశాస్త్రి 2) ఆనంద్‌మోహన్ బోస్
3) 1, 2 4) ఎవరూ కాదు

27. 1875 లో అమెరికాలోని ఏ నగరంలో దివ్యజ్ఞాన సమాజాన్ని స్థాపించారు?
1) శాన్‌ఫ్రాన్సిస్కో 2) వాషింగ్టన్
3) న్యూయార్క్ 4) మిసిసిపి

28. అలీఘర్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్
2) నవాబ్ అబ్దుల్ లతీఫ్
3) ధర్మ్‌నిజామీ 4) షరియతుల్లా

29. 'సుందర భారత వధువుకు హిందువులు, ముస్లింలు రెండు కన్నుల లాంటి వారు' అన్నదెవరు?
1) జిన్నా 2) సయ్యద్ అహ్మద్‌ఖాన్
3) మహ్మద్ ఇక్బాల్ 4) మౌలానా అబ్దుల్ కలాం

30. నామ్‌ధారీ ఉద్యమానికి నాయకుడు ఎవరు?
1) భాయి దయాల్‌సింగ్ 2) భాయి దర్బార్‌సింగ్
3) భాయి రాంసింగ్ 4) భాయి సుందర్‌సింగ్

31. ఆత్మగౌరవ ఉద్యమాన్ని ప్రారంభించిందెవరు?
1) పి. త్యాగరాయ చెట్టి 2) జ్యోతిరావు పూలే
3) రామస్వామి నాయకర్ 4) అంబేడ్కర్

32. 'ఒకే మతం, ఒకే కులం, ఒకే దైవం' అనే విధానాన్ని ప్రచారం చేసింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) స్వామి దయానంద సరస్వతి
3) స్వామి వివేకానంద 4) ఎవరూ కాదు

33. 1924 లో వైకోం సత్యాగ్రహాన్ని నిర్వహించింది?
1) అంబేడ్కర్ 2) జ్యోతిరావు పూలే
3) నారాయణగురు
4) పెరియార్ రామస్వామి నాయకర్

34. 'గులాంగిరి' గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) బి.ఆర్. అంబేడ్కర్
3) భాగ్యరెడ్డి వర్మ 4) ఓంప్రకాశ్ వాల్మీకి

35. 1848 లో తొలి బాలికా పాఠశాలను ఎక్కడ ప్రారంభించారు?
1) రాజమండ్రి 2) ధవళేశ్వరం
3) బొంబాయి 4) పుణె

36. 'తహరీబ్ ఉల్ అఖ్లాక్' అనే పత్రికను ఎవరు నిర్వహించారు?
1) నవాబ్ అబ్దుల్ లతీఫ్ 2) థియోడర్ బెక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) సయ్యద్ అహ్మద్‌ఖాన్

37. 'నేను సోషలిస్ట్‌'ని అని ప్రకటించుకున్న తొలి భారతీయుడు ఎవరు?
1) ఎం.ఎన్. రాయ్ 2) జయప్రకాశ్ నారాయణ్
3) స్వామి వివేకానంద 4) సుభాష్ చంద్రబోస్

38. రహస్య సిద్ధాంతం అనే గ్రంథాన్ని రచించింది?
1) అనిబిసెంట్ 2) జిడ్డు కృష్ణమూర్తి
3) జి.ఎస్. అరుండేల్ 4) మేడం బ్లావెట్‌స్కీ

39. వేద సమాజాన్ని దక్షిణ భారత బ్రహ్మ సమాజంగా రూపొందించింది ఎవరు?
1) మన్నవ బుచ్చయ్య పంతులు
2) కందుకూరి వీరేశలింగం
3) శ్రీధరనాయుడు 4) దేశిరాజు పెదబాపయ్య

40. అకాలీదళ్‌ను ఎప్పుడు స్థాపించారు?
1) 1910 2) 1920 3) 1924 4) 1930

41. సమాధులు, శ్మశానాలను ధ్వంసం చేస్తూ, కసాయి వారిని హత్య చేసిన సిక్కు ఉద్యమం ఏది?
1) నామ్‌ధారీ 2) నిరంకారీ 3) కూకా 4) అకాలీదళ్

42. 1888 లో బొంబాయిలో మహాత్మ బిరుదుతో సత్కారం అందుకున్న వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) జ్యోతిరావు పూలే
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎవరూ కాదు

43. 'కుడి అరసు' అనే వారపత్రికను నడిపింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) రామస్వామి నాయకర్
3) నారాయణ గురు 4) అంబేడ్కర్

44. 1901 లో కొరేగావ్ రైల్వేస్టేషన్‌లో కులవివక్ష ఎదుర్కొన్న వ్యక్తి ఎవరు?
1) అంబేడ్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) భాగ్యరెడ్డి వర్మ

45. 'జుఠాన్' అనే పేరుతో ఆత్మకథను రాసుకున్నది ఎవరు?
1) అంబేడ్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) రామస్వామి నాయకర్

46. 1944 లో ద్రవిడ కజగం (DK) పార్టీని స్థాపించింది?
1) రామస్వామి నాయకర్ 2) అన్నాదురై
3) కరుణానిధి 4) పి. త్యాగరాయ చెట్టి

47. కులప్రసక్తి లేని దేవాలయాలను నిర్మించింది ఎవరు?
1) రామస్వామి నాయకర్ 2) రామానుజాచార్యులు
3) రామానందుడు 4) నారాయణ గురు

48. 'శ్రామిక కులాలైన శూద్రులు, అంటరాని కులాలైన అతి శూద్రులు కలిసి పోరాడితేనే కుల వివక్ష పోతుంది' అన్నదెవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేడ్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) బాతుల వెంకట్రావ్

49. 1873 లో సత్యశోధక సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేడ్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) నారాయణ గురు

50. 1903 లో 'నారాయణ ధర్మ పరిపాలనా యోగం' సంస్థను స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్
4) స్వామి దయానంద సరస్వతి

51. ఎగువ కులంలో సంస్కరణోద్యమాన్ని ప్రారంభించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్ 4) అంబేడ్కర్

52. ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించింది ఎవరు?
1) అంబేడ్కర్ 2) సుభాష్ చంద్రబోస్
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) లార్డ్ అట్లీ

53. రాజా రామమోహన్‌రాయ్ మరణానంతరం ఎవరి ఆర్థిక సహకారంతో బ్రహ్మ సమాజాన్ని నిర్వహించారు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) రామచంద్ర విద్యావాగీష్ 4) ద్వారకనాథ్ ఠాగూర్

54. 1929 నాటి శారదా చట్టం ప్రకారం బాలికలు, బాలుర వివాహ వయసెంత?
1) 12, 14 2) 14, 16 3) 18, 21 4) 10, 12

55. పాట్నా, కలకత్తాల్లో ముస్లిం పాఠశాలలు (మదర్సాలు) స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే 2) రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) రోకియా సఖావత్

56. యంగ్ బెంగాల్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) హెన్రీ డెరోజియో 2) రాజా రామమోహన్‌రాయ్
3) డేవిడ్ హేర్ 4) అలెగ్జాండర్ డఫ్

57. కింది అంశాలను జతపరచండి.
i) సంవాద కౌముది a) కేశవ చంద్రసేన్
ii) సులభ్ సమాచార్ b) రాజా రామమోహన్‌రాయ్
iii) తత్వబోధిని c) రఘుపతి వెంకటరత్నం
iv) బ్రహ్మ ప్రకాశిక d) దేవేంద్రనాథ్ ఠాగూర్
1) i-a, ii-b, iii-c, iv-d 2) i-b, ii-a, iii-d, iv-c
3) i-d, ii-c, iii-b, iv-a 4) i-c, ii-d, iii-a, iv-b

58. సంగత్‌సభ (సంగీత సభ)ను ప్రారంభించింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) దేవేంద్రనాథ ఠాగూర్ 3) కేశవ చంద్రసేన్
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

జవాబులు

1-4	13-1	25-1	37-3	49-1
2-4	14-2	26-3	38-4	50-2
3-3	15-2	27-3	39-3	51-2
4-1	16-4	28-1	40-2	52-1
5-1	17-1	29-2	41-3	53-4
6-2	18-3	30-3	42-2	54-2
7-1	19-2	31-3	43-2	55-4
8-4	20-2	32-4	44-1	56-1
9-3	21-4	33-4	45-2	57-2
10-2	22-3	34-1	46-2	58-3.
11-3	23-2	35-4	47-4	
12-2	24-3	36-4	48-1	

మీ అభిప్రాయాలు పంపాల్సిన ఈమెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

★ Which among the following space organizations revealed 10 new rocky, Earth-sized planets that could potentially have liquid water and support life in June 2017? *Ans: c*
a) Indian Space Research Organisation (ISRO)
b) Japan Aerospace Exploration Agency (JAXA)
c) National Aeronautics and Space Administration (NASA)
d) Russian Federal Space Agency (RFSA)

ప్రతిభ

Tiger State of India is...

Current Affairs

1. Recently State-owned oil firms IOC, BPCL and HPCL signed an agreement to jointly set up the world's largest refinery and petrochemical complex in:
a) Maharashtra b) Gujarat
c) Rajasthan d) Karnataka

2. Recently in an attempt to reduce the number of deaths of endangered wildlife in Thar Desert, new "rescue wards" have come up in the far-flung rural areas of Jodhpur. Thar Desert does not lie in:
a) Gujarat b) Haryana
c) Madhya Pradesh d) Punjab

3. Recently Reserve Bank of India has put which bank under prompt corrective action (PCA) due to a sharp increase in bad loans?
a) Union Bank of India
b) Central Bank of India
c) United Bank of India d) IDBI Bank

4. Recently India has decided for the first time to place a dedicated cell to promote investments of which country in India?
a) Canada b) USA
c) Australia d) Russia

5. The National Physical Laboratory (NPL), part of the Council of Scientific & Industrial Research and the only agency in India that is authorised to maintain Indian Standard Time (IST). It is located in:
a) Mumbai b) Allahabad
c) New Delhi d) Kolkata

6. Recently a team of experts at the Indian Institute of Technology - Kharagpur has fashioned a hybrid material based on silk protein called:
a) Silk Lyptonn b) Silk Fibroin
c) Silk Ranyon d) Silk Tinyton

7. Recently the Ministry of Health and Family Welfare has launched 'IDCF' in order to intensify efforts to reduce child deaths due to:
a) Diphtheria b) Tuberculosis
c) Diarrhoea d) Tetanus



8. Who has been appointed as India's ambassador to the European Union (EU) in June 2017?
a) Gaitri Issar Kumar
b) Ajit Vinayak Gupte
c) Reenat Sandhu
d) Ranjan Deepak

9. The government is set to roll out the 'Mission Parivar Vikas' programme to improve family planning services in how many districts of India?
a) 56 b) 78 c) 104 d) 146

10. Name the 1st Indian woman who has been elected as member of International Tribunal for the Law of the Sea (ITLOS)?
a) Sumedha Puri b) Anandita Razdan
c) Koel Agrahari d) Neeru Chadha

11. Recently Anglo American's diamond unit De Beers launched the world's largest diamond exploration vessel off the coast of:
a) South Africa b) Chile
c) Namibia d) Egypt

12. Recently the Asian Infrastructure Investment Bank (AIIB) approved it's first-ever equity investment, worth .... to catalyze private capital for infrastructure projects in India.
a) $ 70 million b) $110 million
c) $150 million d) $230 million



13. Who was the first Indian woman driver competed in one of the highest classes of Formula racing in the country at the upcoming JK Tyre-FMSCI National racing championship?
a) Radha Menon b) Aprajita Sehgal
c) Mira Erda d) Ritu Das

14. According to the study by UK-based Money Super Market what is the present rank of India in survey of nations with the lowest global environmental impact?
a) 34th b) 46th c) 57th d) 75th

15. Who is not among the three countries that will participate in Malabar 2017, a joint midsummer exercise aimed at addressing shared threats to maritime security in the Indo-Asia Pacific region?
a) Japan b) USA
c) Indonesia d) India



16. David Grossman has won the Man Booker International Prize for his novel "A Horse walks into a bar". David Grossman belongs to:
a) Uganda
b) Canada
c) Australia d) Israel

17. Recently the government, through a notification amending a prevention of money laundering law, has made it mandatory to provide Aadhaar to open a bank account and to conduct a transaction of .... or more.
a) Rs.20,000 b) Rs.50,000
c) Rs.1,00,000 d) Rs.2,50,000

18. According to Environment Minister Dr. Harsh Vardhan, India is committed to achieve Land Degradation Neutrality by the year:
a) 2020 b) 2025 c) 2030 d) 2050

19. Recently which of the following country ratified automatic exchange of financial account information with India and 40 other jurisdictions to facilitate immediate sharing of details on suspected black money?
a) Belarus b) Switzerland
c) Russia d) USA

20. In order to boost G&J sector in the region Gem & Jewellery Training Institute, a first of its kind in Southern India is to be set up in:
a) Kochi b) Palakkad
c) Udupi d) Mangalore

21. In an attempt to keep India's regional navigation satellite system fully operational, ISRO is preparing to launch a back-up for IRNSS-1A, one of the seven satellites in the constellation. What is the name of its regional navigation satellite system?
a) GAGAN b) NavIC
c) Galileo d) None of the above

22. Recently which of the following countries's scientists have found that using blue-green algae and light to trigger photosynthesis could help treat cardiac disease, the top cause of death globally?
a) Japan b) Germany
c) USA d) China

23. Recently P.N.Bhagwati passed away. He was the:
a) Former Chief Election Commissioner of India
b) Former Chief Justice of India
c) Former Indian cricket test team captain
d) First Chief Information Commissioner of India

24. Gorkha Janmukti Morcha has been in the news, because it has been campaigns for the creation of a separate state Gorkhaland within India, out of districts in the north of which of the following states of India?
a) Tamil Nadu b) West Bengal
c) Uttar Pradesh d) Madhya Pradesh

25. Dr. Mahesh Sharma, Minister of State (Independent charge) for Culture & Tourism launched the implementation of the "National Mission on Cultural Mapping of India' at:
a) Mathura, Uttar Pradesh
b) Chitradurga, Karnataka
c) Tiruchirapalli, Tamil Nadu
d) Kurnool, Andhra Pradesh

26. How many new Post Office Passport Seva Kendras (POPSKs) has been launched by Government of India in June 2017?
a) 50 b) 149 c) 100 d) 500

27. Which is the country's first public transport system to reserve jobs for members of the third gender people in June 2017?
a) Kolkata Metro b) Hyderabad Metro
c) Kochi Metro d) Delhi Metro

28. Sardar Sarovar Dam is being built on which of the following rivers?
a) Tapi b) Krishna
c) Narmada d) Godavari

29. Which of the following states of India is poised to fortify its position as the "Tiger State of India" with major reserves indicating an increase in the tiger population as per the annual census completed recently?
a) Karnataka b) Assam
c) Gujarat d) Rajasthan

30. The Indian Space Research Organisation (ISRO) has progressed to the testing of subsystems in the development of a semi-cryogenic engine for rockets with heavier payload capacity. The semi-cryogenic engine uses a combination of which of the following as propellants?
a) Liquid oxygen (LOX)
b) Refined kerosene (Isrosene)
c) Solid lithium (SLM)
d) Both (a) and (b)

31. Who among the following won the doubles title in the $60,000 ITF women's tennis tournament in June 2017?
a) Prarthana Thombare and Kotomi Takahata
b) Prarthana Thombare and Natcharee Teerachodjiranon
c) Prarthana Thombare and Yu-Yun Li
d) Prarthana Thombare and Natasha Sengphrachanh

32. Right to Information Act reveals that the Election Commission of India had ordered registration of FIR against the Chief Minister and others for alleged electoral malpractices during the Dr. Radhakrishnan Nagar by-election of which of the following states?
a) Tamil Nadu b) West Bengal
c) Goa d) Karnataka

33. A Street in Thuruthi ward of Kasaragod municipality that was recently named 'Gaza', a reference to the disputed strip of land between which of the following countries?
a) Israel and Egypt b) Israel and Syria
c) Israel and Libya d) Israel and Jordon

34. Which among the following Palaces has becomes first Indian building to get trademark in June 2017?
a) Mysore Palace b) Taj Mahal Palace
c) Nizam Palace
d) Raja Maharanjith Singh Palace

35. The 106th Session of International Labour Conference (ILC) was held from 5-16th June 2017 in:
a) USA b) South Africa
c) Switzerland d) Norway

36. How many member countries are there in the Asian Infrastructure Investment Bank?
a) 80 b) 10 c) 50 d) 40

37. Reserve Bank of India said its internal advisory committee (IAC) had identified 12 accounts, which account for .... % of non-performing assets of the Indian banking system for immediate resolution under the Insolvency and Bankruptcy Code (IBC).
a) 30 b) 25 c) 20 d) 15

38. The 'Make in India' initiative unveiled by Prime Minister Narendra Modi in 2014, provided the supply side intervention(s) of which of the following?
a) FDI reforms
b) Ease of doing business
c) Scaling up physical infrastructure and competitive federalism
d) All of the above

39. Which among the following country's cricket team has won its maiden ICC Champion Trophy in June 2017?
a) India b) England
c) Pakistan d) South Africa

40. Who among the following won the Indonesia Open men's singles trophy in June 2017?
a) Sai Praneeth b) Son Wan Ho
c) Kidambi Srikanth d) Kazumasa Sakai

Key

1-a	10-d	19-b	28-c	37-b
2-c	11-c	20-c	29-a	38-d
3-b	12-c	21-b	30-d	39-c
4-d	13-c	22-c	31-a	40-c
5-c	14-d	23-b	32-a	
6-b	15-c	24-b	33-a	
7-c	16-d	25-a	34-b	
8-a	17-b	26-b	35-c	
9-d	18-c	27-c	36-a	

హాయ్! బుజ్జీ!!

లంచ్‌బాక్స్‌లు చూడండి... తినడం కుదరదండి!

స్కూలుకు పుస్తకాలతో పాటు తప్పకుండా తీసుకుపోయేదేంటి? ఒక్క నిమిషం ఆలోచించైనా టిఫిన్ బాక్స్ అని చెప్పేస్తాం. ఎందుకంటే అది కూడా మనం బడికి తీసుకుపోయే వాటిల్లో ముఖ్యమైంది. అందుకే ఇష్టమైన కార్టూన్‌పాత్రల బొమ్మలతో, రంగు రంగుల్లో మనకు నచ్చిన ఆకారాల్లో ఉన్న డబ్బాలను కొనుక్కుంటాం. సరేగానీ ఇదంతా ఇప్పుడెందుకు అనే సందేహం వచ్చిందా?

- రకరకాల భోజన డబ్బాలతో ఉందో ప్రదర్శనశాల. పేరు 'లంచ్‌బాక్స్ మ్యూజియం'. అతి పెద్దది కూడా. చూడాలంటే అమెరికా జార్జియాలోని కొలంబస్‌కు వెళ్లాల్సిందే.
- ఇందులో అడుగుపెట్టగానే ఒకటి కాదు రెండు కాదు వరుసల్లో పేర్చిన బోలెడు డబ్బాలు కనిపిస్తాయి. వీటి సంఖ్య దాదాపు 3,500. ప్లాస్టిక్, మెటల్ వంటి రకరకాల పదార్థాలతో చేసినవి ఇవన్నీ.
- అలెన్ ఉడాల్ అనే తాతయ్య సేకరించి పెట్టారీ డబ్బాలన్నింటినీ. 1990 నుంచి ఈ పని మొదలుపెట్టాడట. అలా ఆనాటి డబ్బాల నుంచి అంటే మన నాన్నలు బడికి తీసుకెళ్లిన వాటి నుంచి ఇప్పటి కొత్తరకం లంచ్‌బాక్స్‌ల వరకూ చూడొచ్చు.



మీకు తెలుసా?

- పనిచేసే దగ్గరకు డబ్బాలో భోజనం తీసుకెళ్లే పద్ధతి 200 సంవత్సరాల క్రితమే మొదలైంది.
- 1950 నుంచి 1970ల్లో టిఫిన్ - లంచ్ బాక్స్‌ల అలవాటు ఎక్కువగా పెరిగిందట. రకరకాల అలంకరణలతో మార్కెట్లోకి వచ్చాయట.

నీకో లక్ష్యం ఉండటమే కాదు, దాన్ని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సాధించుకునేలా వ్యూహ నైపుణ్యం కూడా ఉండాలి

- అబ్దుల్ కలాం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Puff = ఊదుట, ఉబ్బు
- కలహం = పోట్లాట

ఎటు చదివినా ఒకటే!

BUSH SAW SUNUNU SWASH SUB.

నవ్వుల జల్లులు!

శీను: అమ్మా! పక్కింటాంటీ ఏంటీ, కుర్చీ పట్టుకుని నీ వెనకే తిరుగుతోంది?

తల్లి: నేను కట్టుకున్నది ఆవిడ పట్టుచీరలే!

- **తోట తిరుపతిరావు**, విశాఖపట్నం

తల్లి: గోడను అలా భూతద్దం పెట్టి చూస్తున్నావేంటి?

బిట్టు: నువ్వే కదమ్మా గోడలకు చెవులుంటాయన్నావు. అందుకే వెతుకుతున్నా!

- **మంగళపెల్లి కొమురయ్య**, తొర్రూరు

చిలిపి ప్రశ్న

పరుగులు ఎక్కడ తీస్తారు?

- **ఎం. నాగభూషణం**, మహబూబ్‌నగర్

ఐదు తేడాలు కనుక్కోండి





పట్టికలో పదాలు

ఇక్కడ పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

Z	B	W	K	X	B	R	V	P	L	A	E	V	O	Z
J	P	R	A	J	V	U	O	E	Y	D	R	T	Q	T
P	C	A	L	E	C	N	A	D	U	O	U	B	G	Q
R	I	W	R	A	U	I	F	F	V	X	T	O	K	T
O	S	S	F	T	W	V	G	C	E	D	U	I	R	H
G	U	Q	D	Y	Y	E	A	D	K	A	F	K	E	P
R	M	A	C	N	G	R	O	C	O	L	L	E	G	E
A	L	Z	A	O	E	S	D	A	N	G	S	C	W	A
M	O	Y	R	W	S	I	O	Z	W	T	U	T	S	K
M	O	Q	D	K	N	T	R	B	O	N	C	X	Y	D
X	H	P	S	N	E	Y	H	F	G	R	C	E	S	F
W	C	H	E	N	O	I	T	A	R	B	E	L	E	C
N	S	R	K	V	A	S	G	I	F	T	S	C	U	A
A	B	I	B	G	D	X	C	W	W	R	S	P	K	P
W	A	W	A	R	D	S	S	P	E	C	I	A	L	E

SUCCESS, FUTURE, PROUD, PARTY, GIFT, DINNER, DANCE, GOWN, MUSIC, FRIENDS, CARDS, CELEBRATION, SPECIAL, COLLEGE

సరదా వాక్యాలు

కింది ఖాళీల్లో సరైన శరీర భాగాల పేర్లు రాస్తే వాక్యాలు అర్థవంతం అవుతాయి.

1. ☐☐ ప్రాణం తోకకు వచ్చింది.
2. ☐☐☐ వాసిలో ప్రమాదం తప్పింది.
3. ☐☐ మంచిదైతే ఊరు మంచిదవుతుంది.
4. ☐☐☐ చించుకుంటే కాళ్లమీద పడినట్లు
5. ☐☐ బంధం ఎంతో గొప్పది
6. ☐☐☐☐లో వైకుంఠం చూపించినట్లు
7. ☐☐☐కాలాక ఆకులుపట్టుకున్నా లాభం లేదు

- **ఆర్. టీనా శ్రీభవిష్య**, విజయనగరం

మంచు గడ్డలు మునగవెందుకు?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: మంచు గడ్డలు నీటిలో ఎందుకు మునగవు?

- **బి. రాజేశ్వర్**, పొన్కల్

జవాబు: ఏయే ద్రవాల్లో ఏయే పదార్థాలు మునుగుతాయో లేదా తేలుతాయో తెలిపే ప్లవన సూత్రాలు పాఠ్యపుస్తకాల్లో ఉన్నాయి. ఒక ద్రవపు సాంద్రత కన్నా అందులో పడిన వస్తువు సాంద్రత తక్కువైతే ఆ పదార్థం తేలుతుందని ఎక్కువైతే మునుగుతుందని, సమానమైతే మునగకుండా తేలకుండా మధ్యలో వేలాడుతుందని ఆ సూత్రాలు తెలుపుతాయి. నీటి సాంద్రతకన్నా మంచు గడ్డ సాంద్రత తక్కువ. అందువల్లే మంచు గడ్డలు నీటిపై తేలుతున్నాయి. ప్రకృతిరీత్యా ఈ ధర్మం ఉండటం వల్లే చాలా తక్కువ ఉష్ణోగ్రత ఉన్న ధ్రువ ప్రాంతాలు, చలి ప్రాంతాల్లో ఉన్న సముద్రపు నీటిపై మంచుగడ్డలు ఉన్నా, కింద ఉన్న నీరు ద్రవరూపంలో ఉండటం వల్ల జలచరాలు బతుకుతున్నాయి. మరో తమాషా ఏంటంటే పైన మంచు గడ్డల బరువు వల్ల కిందున్న నీరు గడ్డకట్టే లక్షణం ఇంకా తగ్గిపోయి ద్రవ రూపంలోనే ఉంటుంది.



- **ప్రొ॥ ఎ.రామచంద్రయ్య**, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

ఒక్కటి చాలు

ఆధారాలతో తెలుగు పదాలు రాయండి

1. Mother ☐ త
2. Lid ☐ త
3. Donor ☐ త
4. Swim ☐ త
5. Grandfather ☐ త
6. Crab ☐ త
7. Pair ☐ త

జవాబులు: **చిలిపిప్రశ్న:** నేలపైన! **సరదా వాక్యాలు:** 1. తల 2. వెంట్రుక 3. నోరు 4. కడుపు 5. పేగు 6. అరచేతి 7. చేతులు **ఒక్కటి చాలు:** 1. మాత 2. మూత 3. దాత 4. ఈత 5. తాత 6. పీత 7. జత **ఐదు తేడాలు కనుక్కోండి:** ఎలుగు తోక, నోరు, పెంగ్విన్ కాలు, రెక్క, గొడుగు

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net

13న స్వాతంత్ర్య సమర ఘట్టాలపై నృత్య రూపక పోటీలు

కర్నూలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఎస్వీ సుబ్బారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 17వ సాంస్కృతిక మేళాలో భాగంగా ఈనెల 13వ తేదీన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుల వేషధారణ, స్వాతంత్ర్య సమర ప్రధాన ఘట్టాలపై దృశ్య రూపక పోటీలు, ఏకపాత్రాభినయం పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, కార్యాధ్యక్షుడు రాయపాటి శ్రీనివాస్ తెలిపారు. కృష్ణానగర్ రైల్వేగేట్ సమీపంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో మధ్యాహ్నం 3 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయన్నారు. సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ మూడు విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. మరిన్ని వివరాలకు 93968 61308 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

జీఎన్ఎం నర్సింగ్ కోర్సులకు దరఖాస్తు

కర్నూలు వైద్యాలయం న్యూస్‌టుడే: సర్వజన ఆసుపత్రిలోని నర్సింగ్ స్కూల్‌లో జీఎన్ఎం కోర్సులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. జీఎన్ఎం కోర్సులకు బైపీసీతోపాటు, ఎంపీహెచ్ఏ ఇంటర్ కోర్సులో పూర్తిచేసిన వారు అర్హులు. కర్నూలు జీజీహెచ్‌లో 60 సీట్లు, తిరుపతిలో 30 సీట్లు ఉన్నాయి. రాయలసీమ జిల్లాలో ఇంటర్ బైపీసీ లేదా, ఎంపీహెచ్ఏ పూర్తి చేసిన వారు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. వివరాలకు http\\dme-.apn-i-c.-in- 'వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

13న బేస్ బాల్ ఎంపిక పోటీలు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక సిల్వర్ జూబ్లీ కళాశాల మైదానంలో ఈ నెల 13న ఉదయం 10.00 గంటలకు సబ్‌జూనియర్స్ విభాగంలో జిల్లాస్థాయి బేస్ బాల్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం కార్యదర్శి డా॥వై. కల్యాణ్‌కుమార్ తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు వయో ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డుతో నేరుగా పోటీల్లో పాల్గొనాలని సూచించారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ధనాభివృద్ధికి శ్రావణ శుక్రవారం రోజు ఏం చేయాలి? వాస్తు దోషాలను సులభంగా తొలగించుకోవడం ఎలా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: నువ్వే కావాలి (తరుణ్, రిచా).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘులు 'కాజూ మటర్ పన్నీర్', మీచేతి వంట 'బీట్‌రూట్ కుర్మా', 'గోబీ పుదీనా రైస్', జస్ట్ ఎ మినిట్ 'కొబ్బరి నువ్వుల బర్ఫీ' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: వీర (రిపీట్), 05-30: ఆడాళ్ళా మజాకా! (హైదరాబాద్ - సఫిల్‌గూడ అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో...), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: కంప్లీట్ కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం..

ఈటీవీ ప్లస్

ఉదయం
11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం
12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 గీత...సుబ్రమణ్యం రిపీట్
01:15 ఎవడి గోల వాడిదే రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పటాస్ పంచెస్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్ రిపీట్
09:00 పటాస్ రిపీట్
09:30 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
09:45 టాప్స్
10:00 గీత...సుబ్రమణ్యం
10:15 ఎవడి గోల వాడిదే
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ. 6:00, సా. 5:00 రా. 11:00)
- ★ ఆయుష్ (ఉ. 6:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 5:30, రా. 10:30,11:30)
- ★ హెల్దీ & టేస్టీ – హెల్దీ డయాబెటిక్ (ఉ. 7:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ - (ఉ. 8:30, మ. 1:00, సా. 6:00, రా. 8:30)
- ★ డా. ఈటీవీ – (ఉ. 9:00, 11.00, మ. 3:30, రా. 7:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 9:30)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (ఉ. 10:00)
- ★ ఆరోగ్యమస్తు - (ఉ. 10:30, మ. 1:30, 3:00, రా. 9:00)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హోమియో - (మ. 2:00, రా. 7:00)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ. 2:30, సా. 4:00, రా. 9:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగగారి దొంగ పెళ్ళాం (కృష్ణ, విజయశాంతి), 10-00: మార్నింగ్ షో: అమరజీవి(ఏఎన్నార్,జయప్రద), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అమ్మో ! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: చట్టం (రాంకీ, విజయశాంతి), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తపోతన (నాగయ్య), 10-00: సెకండ్ షో: అల్లుడుగారూ జిందాబాద్ (శోభన్‌బాబు).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – రాగి నువ్వుల కజ్జికాయలు & వామాకు నువ్వుల బజ్జీ, ఉ.9.30: పిండివంటలు, ప్రసాదాలు – నవరతన్ లడ్డు & గుమ్మడిపండు చలిమిడి, ఉ.10.00, రా.7:00: అతిథి – మీ ఇంటింటి నేస్తం, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హోమ్ మేడ్ సెరిలాక్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – పీనట్ బట్టర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - గోధుమ ప్రసాదం & పూర్ణం బూరెలు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - నువ్వుల పప్పు చెక్కలు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – చంద్రకాంత గవ్వలు, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బంగాళదుంప పర్వల్ కూరగాయల వేపుడు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ గోబీ గార్లిక్, మ.1.00: వావ్ ఏమి రుచి (జర్మన్ క్యూసైన్) – కోకోనట్ కర్రీ ఫ్రైడ్ చికెన్ & స్టిర్ ఫ్రైడ్ వెజిటబుల్స్ ఇన్ కోకోనట్ మిల్క్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) మొక్కజొన్న పొట్లాలు, మ.1.45, రా.7.30: రోడ్ సైడ్ రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – చికెన్ స్ట్రిప్స్ (ఒవెన్ స్పెషల్), మ.2.30: చోటా షెఫ్ – శెనగపప్పు పాయసం, సా.5.15: స్నాక్స్ – గుమ్మడి బిల్లలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, కొల్హాపూర్, మహారాష్ట్ర, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ(రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ మహంకాళి దేవాలయం, తూప్రాన్, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 11-08-2017

(SVBC) ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - మహాలక్ష్మి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 00-00 లలితాసహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 మహాలక్ష్మి వైభవం - ప్రవచనం - చక్రవర్తి రంగనాథ్, 05-00 లైవ్ ఎస్.డి. సేవ తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుచూర్, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కల్యాణోత్సవం, 08-00 భక్తుల అనుభవాలు, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - పెద్దింట్లమ్మవారు - కొల్లేటికొండ, 09-30 శ్రీ దేవీ సప్తశతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం

(భక్తి TV) ఉదయం: 06-00 శ్రీలక్ష్మీ అభిషేకం (లైవ్), 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రావణ శుక్రవార వైభవం (లైవ్), 09-00 లక్ష్మీ కటాక్షం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 శ్రీ లలితాసహస్రం, 06-00 శ్రీపురం గోపూజ (లైవ్), **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

(Zee) ఉదయం: 07-30 అభిషేకం, 08-00 సినిమా: బ్రదర్స్, 11-00 కామెడీ ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: సౌఖ్యం.

(maa) ఉదయం: 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: చంద్రముఖి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 03-30 సినిమా: మనమంతా, **సాయంత్రం:** 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

(GEMINI) ఉదయం: 06-00 టెలీషాపింగ్, 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శ్వేతనాగు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: దిల్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: దృశ్యం.

(HBO SIMPLY THE BEST.) ఉదయం: 06-00 న్యూ ఇయర్స్ ఈవ్, 08-18 లైట్స్ అవుట్, 09-42 ఫుల్ మెటల్ జాకెట్, 11-27 టీనేజ్ మూటెంట్ నింజా టర్టెల్స్, **మధ్యాహ్నం:** 01-22 స్టార్ ట్రెక్ ఇంటూ డార్క్‌నెస్, 03-46 స్టెప్ అప్, **సాయంత్రం:** 05-27 షావోలిన్ సాకర్, 07-08 విస్కీ టాంగో ఫాక్స్‌ట్రాట్, **రాత్రి:** 09-00 కుంగ్ ఫూ పాండా 2.

వేరుసెనగలో దిగుబడి పెంచే పోషక యాజమాన్యం



నూనె గింజల పంటల్లో వేరుసెనగ ప్రధానమైనది. కాయ బాగా వృద్ధిచెంది గట్టి విత్తనంతో పాటు అధిక నూనె శాతం కలిగి ఉండటానికి సరైన పోషక యాజమాన్యం చాలా అవసరమని డాక్టర్ కేవీఎల్‌రావు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు పి.వెంకటసుబ్బయ్య, వి.జ్యోతి, రాజశ్రీ వివరించారు.

దుక్కిలో వేయాల్సిన ఎరువులు

- ★ ఆఖరి దుక్కిలో ఎకరానికి 4-5 టన్నుల సేంద్రియ ఎరువు వేయాలి. సిఫారసు చేసిన మొత్తం భాస్వరం, అనగా 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 33 కిలోల మ్యూరేట్ పొటాష్‌ను ఆఖరి దుక్కిలో వేసుకోవాలి.
- ★ వేరుసెనగ లెగ్యూమ్ కుటుంబానికి చెందిన మొక్క కనుక మొక్క వేరు బుడిపెలలో గాలిలోని నత్రజనిని స్థిరీకరించే బాక్టీరియా ఉండటం వలన తక్కువ మోతాదులోనే నత్రజని ఎరువుల అవసరం ఉంటుంది.
- ★ ఎకరానికి 18 కిలోల యూరియాను విత్తనాలను విత్తే సమయంలోను, 9 కిలోలు విత్తిన 30 రోజుల తర్వాత తొలిపూత దశలో వేసుకోవాలి.
- ★ వేరుసెనగలో నూనె, కాయ అభివృద్ధికి కాల్షియం, గంధకం పోషకాలు అవసరం.
- ★ సాధారణంగా నేలలోను, పొలానికివేసే సేంద్రియ ఎరువులద్వారా చాలావరకు పైరుకు కావాల్సిన మోతాదులో ఇతర పోషకాల అందుతాయి. కానీ ఒక ఏడాదిలో, ఒకే భూమిలో, ఒకటికన్నా ఎక్కువ సార్లు పంటలు పండించడం, సిఫారస్ మేరకు సేంద్రియఎరువులు వాడకపోవడం, కాల్షియం, గంధకంలేని సంకీర్ణ ఎరువులను రైతులు విరివిగా వాడుతుండటం మొదలైన కారణాల వల్ల పోషకలోపాలు పైర్లపై కనపడుతున్నాయి.
- ★ ముఖ్యంగా వేరుసెనగలో కాల్షియం, గంధకం లోపాల వల్ల దిగుబడులు బాగా తగ్గే ప్రమాదం ఉంది. ఆయా లోపాలను సకాలంలో గుర్తించి తగిన నివారణ చర్యలను చేపట్టాలి.

జిప్సం వాడకం

- ★ కాల్షియం లోపించినపుడు లేత ఆకులు ముడుచుకుని వంకరలు తిరగటం, ఆకులు కొసల నుండి ఎండిపోవటం, వేర్లు పెరగక వేరుకుళ్లు రోగం రావటం, కాండం బలహీనంగా ఉండి తప్పకాయలు ఏర్పడటం మొదలైన లక్షణాలతో పైరు సరిగా ఎదగక దిగుబడులు తగ్గే ప్రమాదం ఉంది.
- ★ గంధకం లోపం పైర్లపై ఏర్పడినపుడు లేత ఆకులు చిన్నవిగా ముడుచుకుని కాండం పొట్టిగా, సన్నగా ఉండి వేరు బుడిపెలు తక్కువగా ఉండటంవల్ల వాతావరణం నుంచి సరిగా నత్రజనిని గ్రహించలేక పెరుగుదల నెమ్మదిగా ఉంటుంది. నూనె శాతం, దిగుబడులు గణనీయంగా తగ్గే ప్రమాదం ఉంది.
- ★ కనుక రైతులు వేరుసెనగ పైరులో కాల్షియం, గంధకం పోషకాలను అందించడానికి, ఈ రెండు పోషకాలు విరివిగా, చౌకగా లభించే జిప్సంను వాడుకోవడం ఎంతో మంచిది.
- ★ జిప్సంలో కాల్షియం 24 శాతం, గంధకం 18 శాతం ఉంటుంది. ప్రతి 100 కిలోల జిప్సంను పైరుకు అందించినపుడు.. 24 కిలోల కాల్షియం, 18 కిలోల గంధక నేలకు చేరుతుంది.
- ★ ఎకరా వేరుసెనగ పంటకు నీటిపారుదల కింద 200 కిలోల జిప్సంను తొలి పూత సమయంలో మొక్కల మొదళ్ల దగ్గర చాళ్లలో వేసి కలుపు తీసి మొక్కల మొదళ్ళకు మట్టిని ఎగదోయాలి.
- ★ వర్షాభావ పరిస్థితులలో జిప్సంను విత్తిన 45 రోజులలో అనగా ఊడలు దిగే సమయంలో రెండో కలుపు తీతకు ముందు వేసి కలుపు తీసి మొక్కల మొదళ్ళకు మట్టిని ఎగదోయాలి. ఈ విధంగా చేయటం వల్ల కాల్షియం, గంధకం పోషకాలు పైరుకు కావాల్సిన మోతాదులో అంది గింజ నూనె దిగుబడికి ఎంతగానో ఉపయోగపడి మంచి దిగుబడులు పొందవచ్చు.

సూక్ష్మపోషక లోపాలు

- ★ వేరుసెనగలో సూక్ష్మపోషకాలైన జింకు, ఇనుము, బోరాన్ లోపం అక్కడక్కడా కనపడుతుంది.
- ★ జింకు లోపించిన మొక్కల్లో, మధ్య ఆకులు చిన్నవిగా మారి గుబురుగా కనిపిస్తాయి. మొక్కలు గిడసబారి ఆకుల ఈనెల మధ్య భాగం పసుపుగా మారుతుంది. ఈ లోప లక్షణాలు కనబడిన వెంటనే ఎకరానికి 400 గ్రాముల జింకు సల్ఫేట్‌ను 200 లీటర్ల నీటిలో కలిపి వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేసుకోవాలి.
- ★ ఇనుపధాతు లోపం నల్లరేగడి నేలల్లో అధిక తేమ ఉన్నపుడు కనిపిస్తుంది. లేత ఆకులు పసుపు పచ్చగాను, తెలుపుగాను మారతాయి. ఈ లోప లక్షణాలు కనపడిన వెంటనే ఎకరానికి కిలో అన్నభేది, 200 గ్రాముల నిమ్మ ఉప్పును 200 లీటర్ల నీటిలో కలిపి వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేసుకోవాలి.
- ★ భూసార పరీక్షల ద్వారా నేలలో బోరాన్ లోపం ఉన్నదని తెలుసుకున్నపుడు ఎకరానికి 4 కిలోల బోరాక్స్‌ను విత్తేటపుడు వేసుకోవాలి.

– న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు (వ్యవసాయం)

రేనాటి సూరీడు... ఉయ్యాలవాడ నరసింహారెడ్డి



మహానంది, న్యూస్‌టుడే : బ్రిటిష్ వారిని ఎదురించి పోరాడిన వారిలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రత్యేక స్థానం ఉంది. ఆస మయంలో ఆయన చూపిన ధైర్యసాహసాలను ఇప్పటికీ జిల్లా ప్రజలు కథలు కథలుగా చెప్పుకొంటారు. ఉయ్యాలవాడ మండలం రూపనగుడి గ్రామానికి చెందిన పెద్దమల్లారెడ్డి చిన్న కుమారుడే రేనాటి నరసింహారెడ్డి. అప్పట్లో ఈ ప్రాంతానికి పాలేగాడు పెద్దమల్లా రెడ్డి. ఇతని ముగ్గురు కుమారుల్లో చిన్నవాడు నరసింహారెడ్డి. ఉయ్యాలవాడ జాగీరును ఆంగ్లేయులు వశం చేసుకొని రెవెన్యూ రాబడి రూ. 30 వేలకు రూ.70 వేలు పింఛను ఏర్పాటు చేశారు. అందులో పెద్దమల్లా రెడ్డి సోదరుడు చిన్నమల్లారెడ్డికి సగం పోగా, మిగిలిన సగంలో నరసింహారెడ్డికి మూడో వంతు వచ్చేది. ఇతనికి ఏడాదికి రూ.22 వేల రెవెన్యూ రాబడి ఉండేది. ఈ జాగీరును ఆంగ్లేయులు వశం చేసుకొని నెలకు రూ. 1000 పింఛను ఇవ్వాలని నిర్ణయించారు. అక్కడి జమిందారు మరణించడంతో పింఛన్ కూడా ఆపేశారు. తెల్ల దొరలు క్రమంగా కట్టుబాటు వంశ పారంపర్యం హక్కులు రద్దు చేయడంతో పాటు వారి మాన్యాలను స్వాధీనం చేసుకున్నారు. దీంతో కట్టుబడి బంట్రోతుల్లో అసంతృప్తి మొదలైంది.

● 1846 జూన్ నెలలో తమకు రావాల్సిన పింఛన్ కోసం కోవెలకుంట్ల ఖజానాకు రేనాటి నరసింహారెడ్డి ఒక చీటీ రాసి పంపారు. తహసీల్దారు పింఛను ఇవ్వకపోగా చీటి తెచ్చిన మనిషిని తిట్టి, నరసింహారెడ్డి వస్తే తప్ప పింఛన్ ఇవ్వమన్నారు. ఈ విధంగా పింఛను కోసం పంపిన మనుషులను తిట్టి, కొట్టడమేకాక నరసింహారెడ్డి ఉదాసీనతను ఆసరగా తీసుకొని వారెంట్‌ను పంపారు. అప్పట్లో తెల్లదొరలు ఈ విధంగా చేయడం వల్ల పోరాటాలు ప్రారంభమయ్యాయని చెబుతారు. మాన్యాలు పోగొట్టుకున్న కట్టుబడిదారులు కొండజాతుల వారు నరసింహారెడ్డిని ఆశ్రయించారు. అంతేకాక వనపర్తి, మునగాల, పెనుగొండ, అవుకు, జమిందారులు, హైదరాబాద్‌కు చెందిన గులాంజాద్, కర్నూలుకు చెందిన పాపాజాన్, బనగానపల్లె నవాబ్ మహ్మద్ అలీజర్ పలువురు బోయలు, చెంచులు నరసింహారెడ్డి సైన్యంలో చేరారు.

బ్రిటిష్ ప్రభుత్వం బెంబేలు : బ్రిటిష్ ప్రభుత్వం నరసింహారెడ్డిపై నిఘా పెట్టింది. ఏటుపాలుపోక ఆ ప్రభుత్వం నరసింహారెడ్డిని ముప్పతిప్పలు పెట్టి పట్టించిన వారికి రూ. 10 వేల బహుమతిని ప్రకటించింది. ఈయన ఆచూకీ కోసం ప్రజలను తీవ్రంగా హింసించడం మొదలు పెట్టింది. ఈసమయంలో ఆయన చేసిన పోరాటాన్ని అందరూ గొప్పగా చెప్పుకొంటారు. చివరకు ప్రజల బాధలను చూడలేక నరసింహారెడ్డి ఆంగ్లేయులకు స్వచ్ఛందగా లొంగిపోయారు. ఈయనను సంజామల మండలంలోని జగన్నాథుని గుట్ట వద్ద బంధించి కోవెలకుంట్ల పురవీధుల్లో ఊరేగించారు. 1847 ఫిబ్రవరి 22న కోవెలకుంట్ల జుర్రేరు నది ఒడ్డున నరసింహారెడ్డిని ఉరితీశారు. ఆయన మృతి తర్వాత ప్రజలను భయభ్రాంతులను చేయడానికి నరసింహారెడ్డి తలను ఉయ్యాలవాడ కోట గుమ్మానికి వేలాడ దీశారు.

పంద్రాగస్టు పండగ



భరతమాత దాస్యశృంఖలాలను తెంచడానికి ఆనాడే పోరాటం

వ్యాపారం పేరుతో వచ్చి భారతదేశాన్ని హస్తగతం చేసుకున్న బ్రిటిష్ ప్రభుత్వంపై భరతమాత దాస్యశృంఖలాలను తెంచడానికి ఆనాడే పోరాటం చేసి, బ్రిటిష్ ప్రభుత్వాన్ని ముప్పతిప్పలు పెట్టి, మూడు చెరువుల నీరు తాగించిన స్వాతంత్ర్య సమరయోధుడు. అంతేకాదు... రేనాటిగడ్డ యోధుడు అయిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ఇప్పటికైనా మన ప్రభుత్వం తగిన గుర్తింపును ఇవ్వాలని రాయలసీమ వాసులు ముఖ్యంగా (కర్నూలు జిల్లా ప్రజలు) కోరుతున్నారు.



నదిలో ప్రవహిస్తున్న వరద నీరు

తుంగభద్రకు జలకళ

- సింధనూరు, పొత్నాళ్ ప్రాంతంలో వర్షాలు
- భారీగా చేరిన వరద నీరు

కుంబళనూరు(కౌతాళం గ్రామీణ), న్యూస్‌టుడే: జిల్లా పశ్చిమ ప్రాంత జలప్రదాయిని తుంగభద్ర నదితో గురువారం తెల్లవారుజాము నుంచి వరద నీరు భారీగా చేరుతోంది. దీంతో వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా ఎడారిలా దర్శనమిచ్చిన నది ఒక్కసారిగా జలకళ సంతరించుకొంది. కర్ణాటకలోని సింధనూరు, పొత్నాళ్ తదితర ప్రాంతాల్లో కురిసిన భారీవర్షాలతో పొత్నాళ్ వాగు (చిన్న ఉపనది లాంటిది) ఉద్ధృతంగా ప్రవహిస్తూ తుంగభద్రలో కలుస్తోంది. ఈ ప్రవాహం 2500 క్యూసెక్కులకు పైగా ఉంటుందని స్థానికంగా జలవనరులపై పరిజ్ఞానం ఉన్న వారు చెబుతున్నారు. నదిలో వరద నీరు వచ్చి చేరడంతో వరి నాట్లు వేసేందుకు ఎదురుచూస్తున్న రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

జల వనరుల శాఖలో పదోన్నతుల సందడి

- హంద్రీనీవా ఎస్ఈ నారాయణస్వామికి సీఈగా పదోన్నతి.?
- ఎస్ఈలుగా ఈఈలు..!

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే: జలవనరులశాఖలో పదోన్నతుల సందడి మొదలైంది. ఈమేరకు రాష్ట్ర కార్యాలయంలో దస్త్రాలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న ఇంజినీర్లకు పదోన్నతులు ఇచ్చేందుకు రాష్ట్రస్థాయి అధికారులు కసరత్తు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

పదోన్నతుల వివరాలు గోప్యంగా ఉంచడంతో పాటు..వివరాల జాబితాలను శుక్రవారం విడుదల చేసేందుకు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది.

జిల్లాలో పలువురు ఇంజినీర్లకు పదోన్నతులు దక్కే అవకాశముంది. ఈ జాబితాలో ఉన్న జిల్లా జలవనరుల శాఖ ఇంజినీర్లు ఆసక్తి, ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నారు. పదోన్నతులకు సంబంధించిన దస్త్రానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిన తర్వాత ఉత్తర్వులు వెలువడే అవకాశముంది. వరుసుగా నాలుగు రోజులు సెలవులు రావడం వల్ల ...అభ్యంతరాలపై ఇంజినీర్లు న్యాయస్థానాన్ని ఆశ్రయించకుండా జాబితాను శుక్రవారం విడుదల చేయనున్నట్లు తెలిసింది. హంద్రీనీవా ప్రాజెక్టు ఎస్ఈగా ఏడాది క్రితం అదనపు బాధ్యతలు స్వీకరించిన ఈఈ నారాయణస్వామికి సీఈగా పదోన్నతి లభించనుంది. 1984 సర్వీస్ కమిషన్‌కు చెందిన ఈయన జిల్లాలో సీనియర్ ఈఈగా ఉన్నారు.. శ్రీశైలం ఎస్ఈగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఏజీ మల్లికార్జునరెడ్డికి ఎస్ఈగా పదోన్నతి లభించనుందని తెలిసింది. ఎల్లెల్సీ ఈఈ మగ్బుల్‌బాషా, తెలుగుగంగ ప్రాజెక్టు ఇన్‌ఛార్జ్ ఎస్ఈ రాఘవరెడ్డి, టీజీపీ ఈఈ శ్రీనివాస రెడ్డిలకు ఎస్ఈ లుగా పదోన్నతులు లభిస్తుందని సమాచారం

● జిల్లాలో పలువురు డీఈఈలకు ఈఈలుగా పదోన్నతి దక్కనుంది. వీరిలో సీఈ కార్యాలయంలో డీఈఈ లు పనిచేస్తున్న రాజేంద్రప్రసాద్, భూపాల్ రెడ్డి, తోపాటు మరికొందరు ఉన్నారు.

● ఈ వివరాల కోసం ఇప్పటికే కొందరు ఇంజినీర్లు అమరావతి కేంద్ర కార్యాలయంతో సంప్రదింపులు చేస్తు న్నారు ఎవరెవరికి పదోన్నతులు లభించాయి. ఏపీ జోన్‌లో ఎంతమందికి అవకాశముంది..అనే వివరాలను ఆసక్తిగా తెలుసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.

జిల్లావాసికి సాహిత్య పురస్కారం



వెంకటేశ్వర్లు

కర్నూలు జిల్లా పరిషత్, న్యూస్‌టుడే: తెలుగు భాషకు, తెలుగు సాహిత్యానికి చేస్తున్న సేవకు గుర్తింపుగా జిల్లాకు చెందిన డాక్టర్ వీపూరి వెంకటేశ్వర్లుకు హైదరాబాద్ తెలుగు భాగవత ప్రచార సమితి అచ్యుత రత్న బిరుదుకు ఎంపిక చేసింది. ఈమేరకు ప్రచార సమితి నుంచి వెంకటేశ్వర్లుకు ఆహ్వానం అందింది. ఈనెల 14వతేదీ సాయంత్రం 6.30 గంటలకు హైదరాబాద్‌లో నిర్వహించే భాగవత జయంతి ఉత్సవాలు- 2017 కార్యక్రమంలో పురస్కారం ప్రదానం చేయనున్నారు. పురస్కారానికి ఎంపికైన వెంకటేశ్వర్లుకు పలువురు అభినందనలు తెలిపారు.

విద్యాసంస్థల బంద్ ప్రశాంతం



విద్యార్థుల అర్ధనగ్న ప్రదర్శన

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై వామపక్ష విద్యార్థి సంఘాలైన ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం విద్యా సంస్థల బంద్ నిర్వహించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహించిన విద్యా సంస్థల బంద్ ప్రశాంతంగా జరిగింది. అంతకుముందు నగరంలో విద్యార్థులు ద్విచక్రవాహనాలతో ర్యాలీ నిర్వహించారు. చిన్నారులు ఇబ్బందులు పడకుండా ముందస్తుగానే ప్రైవేట్ పాఠశాలలకు సెలవు ప్రకటించారు. అక్కడక్కడ తెరిచిన పాఠశాలల్లో విద్యార్థులను బయటికి పంపించి మూయించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాములు గౌడ్, రంగన్న, రాజేష్, ఓంకార్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి ప్రభుత్వ పాఠశాలలో ఫర్నీచర్, తాగునీటి సమస్య పరిష్కరించడం లేదని, వసతిగృహాల్లో అరకొర వసతులతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయాలను అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం వహించి విదేశీ వర్సిటీలను ఆహ్వానించడం మంచిది కాదన్నారు. కర్నూలు, కోడుమూరు, ఎమ్మిగనూరు, ఆదోని, మంత్రాలయం, ఆలూరు, పత్తికొండ, డోన్, నంద్యాల, నందికొట్కూరు, శ్రీశైలం, ఆళ్లగడ్డ, బనగానపల్లె, ఓర్వకల్లు ప్రాంతాల్లో విద్యాసంస్థల బంద్ విజయవంతమయ్యిందన్నారు. సీపీఐ కార్యాలయం ఎదుట విద్యార్థులు వినూత్న రీతిలో అర్ధనగ్న ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు సోమన్న, ప్రతాప్, భరత్, శరత్, పరమేష్, పుల్లయ్య, రామాంజనేయులు పాల్గొన్నారు.